VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

రిజిస్ట్రేషన్ నెం. 6097. 4 పుటలు 3 కాసులు

విశాలాంధ్ర

సంపుటి 3 ★ విజయవాడ: శనివారం; జూన్ 26; 1954 ★ సంచిక 81

ఆదివారం సంచికలో ....

* కోలార్ జిల్లాలోని తెలుగు ప్రాంతాలు
* కార్మికవర్గ ఐక్యతయే విజయానికి మార్గం
* పొగాకు పంట: ఆంధ్ర ప్రభుత్వ కర్తవ్యం
* సోవియటు చిత్రకళలో నిత్య నవీనత
* నాటక రచనా ప్రదర్శనలు: నవీన కల్పనలు
* కల్లుగీత (కథానిక)

మిరియాలగూడెంలో దాడులు, చిత్రహింసలు

మిరియాలగూడెం, జూన్ 25

నల్లగొండజిల్లా మిరియాలగూడెం తాలూకా పోలీసులు 3 రోజుల క్రితం వల్లయ్య అనే వారితో సహా యిద్దరిని అరెస్టు చేసి వాడపల్లి పోలీసు స్టేషనులో విపరీతంగా హింసిస్తున్నారు. 5 రోజుల క్రితం ఇద్దరు లంబాడీలను అరెస్టుచేసి కస్టడీలో వుంచి పోలీసులు చిత్రహింసలకు గురి చేస్తున్నారు. పై అధికారులకు తెలిసినా ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు.

ఢిల్లీ విమానాశ్రయంలో చైనా ప్రధానికి ఘనస్వాగతం

"భారత-చైనాలమైత్రి వర్ధిల్లాలి" అనేనినాదాలతో వేలాదిప్రజల హర్షధ్వానాలు

వందకోట్ల జనాభాగల భారత - చైనాల మైత్రికి అత్యంతప్రాధాన్యతగలదని చౌ-ఎన్-లై ఉద్ఘాటన

పుదుచ్చేరికి పెద్ద ఎత్తున ఆయుధ సామగ్రి రాక

మద్రాసు, జూన్ 24

మందుగుండు సామగ్రితో కూడిన మూడు వందల పెట్టెలు నేడొక సరకుల నౌకలో పుదుచ్చేరి రేవు చేరాయి. ఈ నౌక ఈనెల ప్రారంభంలో సైగాన్ నుంచి బయలుదేరి సింగపూర్ మీదుగా ఇక్కడికి వచ్చినట్లు తెలుస్తున్నది.

ఈ పెట్టెలను దించుతున్నపుడు, బీచ్‌రోడ్డులో మనుష్యులను, బండ్లను, నడవనీయకుండా చేశారు. ఇటీవల ఇక్కడికి వచ్చిన ఫ్రెంచి యూరపియన్ సైనికులు కొందరు ఈ కార్యకలాపాన్ని పర్యవేక్షించారు. ప్రజలకు ముందుగుండు విషయం తెలియకుండా వుండాలని భద్రతాచర్యలు తీసుకోబడినాయి. బీచ్‌రోడ్డులో పత్రికా విలేఖరులు పోవడానికి ప్రయత్నించగా, పోలీసులు కారణం చెప్పకుండా వారిని ఆపివేశారు. ఈనౌకలోనే సారాయి కూడా ఎక్కువగా వచ్చినట్లు తెలుస్తున్నది.

లాకప్‌లో పోలీసుల దురాగతాలు

పుదుచ్చేరి, జూన్ 24

నిన్న పోలీసు లాకప్‌నుంచి విడుదల చేయబడ్డ కొంతమంది ఫ్రెంచి ఇండియా యువజన వలంటీర్లు నగర వీధులలో ఊరేగింపు జరిపారు. వీరికి ప్రజలు ఘన స్వాగతం ఇచ్చారు.

లాకప్‌లో పోలీసులు తమ్ము తీవ్రంగా హింసించారని వాలంటీర్లు చెప్పారు. బోర్లపడుకోమని చెప్పి, ఫ్రెంచి సైనికులు బూట్లతో తన్నారని తెలియజేశారు.

భద్రతాసమితి ముందు బ్రహ్మాండమైన ప్రదర్శనలు

'రక్తపాతాన్ని ఆపాలి' అనే నినాదాలతో

న్యూయార్క్, జూన్ 24

"గాలిమేడలలో జరుగుతున్న రక్తపాతాన్ని ఆపాలి" అని నినాదాలిస్తూ వందలకొద్దీ జనం, ఈవేళ భద్రతాసమితి ముందు ప్రదర్శనలు చేశారు.

ఈప్రదర్శనను న్యూయార్క్ శాంతిమహాసభ యే ర్పాటు చేసింది. కమ్యూనిస్టు పార్టీపత్రిక 'డైలీవర్కర్' ఈప్రదర్శనను గురించిన ప్రకటనలను చాలా ముందుగనే ప్రచురించింది.

భద్రతాసమితి కార్యాలయం ముందు ఇంతవరకెప్పుడూయింత బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరుగలేదు.

భారతప్రభుత్వానిజాయితీకి నందికొండప్రాజెక్టు పరీక్ష

కేంద్ర ఆర్థికమంత్రి దేశ్‌ముఖ్‌కు ప్రాజెక్టుకమిటీ నాయకుల మెమొరాండం

విజయవాడ, జూన్ 25

భారత ప్రభుత్వం తన నిజాయితీని రుజువుచేసుకోడానికి నందికొండ ప్రాజెక్టు ఒక పరీక్ష-అని నేడు నందికొండ ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ వై. వి. కృష్ణారావు, సంయుక్త కార్యదర్శి శ్రీ మహబూబ్ ఆదం గారలు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశముఖ్‌కు సమర్పించిన మెమొరాండంలో పేర్కొన్నారు.

మెమొరాండంలో వారు క్రింది విధంగా తెలియజేశారు:

ఆంధ్ర ప్రజలంతా నందికొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని కోరుతున్నారు. భోస్లా కమిటీ ఈ స్కీముకు ఆమోదం తెలియజేసి, వెంటనే పంచవర్ష ప్రణాళికలో దీన్ని చేర్చాలని సిఫార్సు చేసింది. కాని మీరు లోగడ ఆంధ్ర పార్లమెంటు సభ్యులతో ఇంటర్వ్యూ జేసినప్పుడు చెప్పిన దాన్నిబట్టి నందికొట్కూరు మొదలైన చోట్ల మీరు వెల్లడించిన అభిప్రాయాలనుబట్టి ఆంధ్ర ప్రజల్లో అనుమానాలు కలుగుతున్నాయి.

ఆంధ్రదేశంలోను, తెలంగాణాలోను అన్నిరాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు మొదటి పంచవర్ష ప్రణాళికలోనే దీన్ని చేర్చాలని కోరుతున్నాయి. ఆంధ్ర - హైదరాబాద్ ప్రభుత్వాలు కూడా యీ ప్రాజెక్టు నిర్మాణానికి సంయుక్త నివేదిక సమర్పించిన తర్వాత ఆంధ్ర ప్రజలందరూ దీని నిర్మాణం విషయంలో ఇకయెట్టి కాలయాపన జరగదని అభిప్రాయ పడుతున్నారు. ఇది ఆంధ్రప్రజల జాతీయ వాంఛ.

కేంద్ర ప్రభుత్వపు వైఖరి

కేంద్ర ప్రభుత్వం యిదివరకే మొదటి పంచవర్ష ప్రణాళికలో ఒకటిగా కృష్ణా నదీ ప్రాజెక్టును పేర్కొని, రు 40 కోట్లు యిందుకు కేటాయించింది. ఆ ప్రాజెక్టు పేరు ఏమిటో కేంద్ర ప్రభుత్వం పేర్కొనకపోయినా, నందికొండవద్దనే దాన్ని నిర్మించాలనే విషయం నిర్ధారణ అయింది. భారత ప్రభుత్వంచే నియమింపబడిన నిపుణుల సంఘం నందికొండప్రాజెక్టునే సిఫార్సు చేసింది. ప్రణాళికా మంత్రిని అనేక సార్లు కలుసుకొన్న పార్లమెంటు సభ్యులతో ఇంటర్వ్యూ జేసినప్పుడు చెప్పిన దాన్నిబట్టి నందికొట్కూరు మొదలైన చోట్ల మీరు వెల్లడించిన అభిప్రాయాలనుబట్టి ఆంధ్ర ప్రజల్లో అనుమానాలు కలుగుతున్నాయి.

ఈ ప్రాజెక్టువల్ల 5 జిల్లాలలో 43 లక్షల ఎకరాభూమికి నీటిపారుదల వసతి కలుగుతుంది. ఈ ప్రాంతమంతా నిత్యం కరువుకాటకాలకు లోనవుతోంది. నందికొండ ప్రాజెక్టు నిర్మింపలేకపోతే తెలంగాణాకు ముప్పు ఉండదని హైదరాబాద్ ప్రభుత్వం చాలకాలంనుంచి తెలియజేస్తోంది.

పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు

ఆహార ధాన్యాల ఉత్పత్తేకాక, విద్యుచ్ఛక్తికూడా నందికొండ ప్రాజెక్టువల్ల పుష్కలంగా లభిస్తుంది. దీనికి చుట్టుప్రక్కలఉన్న ప్రాంతంలో లభించే ఖనిజసంపదను ఈ విద్యుచ్ఛక్తి సహాయంతో రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయవచ్చు.

మనదేశం ప్రతిసంవత్సరం కోట్ల కొద్దీరూపాయల విలువగలపంటదారను, కాలం వాదించాం. కాని ప్రజల ఆందోళన ఫలితంగా ఆ సంయుక్త నివేదిక కూడా తయారు చేయబడి కేంద్రానికి సమర్పింపబడింది.

కీలక విధ ప్రాజెక్టులమధ్య పోటీపెట్టే యత్నం

మీరు ప్రస్తుతం జరుపుకున్న ఆంధ్ర దేశ పర్యటనలో అనేక ప్రాజెక్టులను పేర్కొంటూ ఉపన్యాసాలిచ్చారు. తుంగభద్ర హైలెవెల్ కాలవ్, నందికొండ, సిద్ధేశ్వరం, పులిచింతల మొదలైన వన్నిటినీ మీరు ప్రస్తావించారు. తత్ఫలితంగా ప్రజల్లో ఉద్దేశపూర్వకంగా గందరగోళ పరిచారు. అంతేగాక, ఒక ప్రాజెక్టుకూ మరో ప్రాజెక్టుకూ పోటీఉందనే అభిప్రాయం మీ ఉపన్యాసాలవల్ల ప్రజల్లోకి వెళ్లింది. నిజానికి అట్టి పోటీ లేనేలేదు.

ఆంధ్ర ప్రజలు వికృతంతంతో కోరుతున్నది నందికొండ ప్రాజెక్టే. పోటీ స్కీములేవీ వారి దృష్టిలోలేవు.

పొరబాటు అభిప్రాయం

మనదేశం ఆహారధాన్యాల ఉత్పత్తి విషయంలో ఇప్పటికే స్వయం పోషకంగా ఉందనీ, అందుచేత యీ ప్రాజెక్టు అనవసరమనీ భారత ప్రభుత్వం అభిప్రాయపడుతూన్నట్లు కనిపిస్తోంది. ఇది చాల పొరబాటు అభిప్రాయం.

ఈ ప్రాజెక్టువల్ల 5 జిల్లాలలో 43 లక్షల ఎకరాభూమికి నీటిపారుదల వసతి కలుగుతుంది. ఈ ప్రాంతమంతా నిత్యం కరువుకాటకాలకు లోనవుతోంది. నందికొండ ప్రాజెక్టు నిర్మింపలేకపోతే తెలంగాణాకు ముప్పు ఉండదని హైదరాబాద్ ప్రభుత్వం చాలకాలంనుంచి తెలియజేస్తోంది.

పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు

ఆహార ధాన్యాల ఉత్పత్తేకాక, విద్యుచ్ఛక్తికూడా నందికొండ ప్రాజెక్టువల్ల పుష్కలంగా లభిస్తుంది. దీనికి చుట్టుప్రక్కలఉన్న ప్రాంతంలో లభించే ఖనిజసంపదను ఈ విద్యుచ్ఛక్తి సహాయంతో రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయవచ్చు.

మనదేశం ప్రతిసంవత్సరం కోట్ల కొద్దీరూపాయల విలువగలపంటదారను,

(మిగతా 4 వ పేజీలో)

భారత ప్రజలకు చౌ-ఎన్-లై అభినందనలు

న్యూఢిల్లీ, జూన్ 25

ఆసియాలోనూ, ప్రపంచంలోనూ సుస్థిరశాంతి నెలకొల్పడంలో వందకోట్ల జనాభాగల భారత - చైనా దేశాల సన్నిహిత మైత్రి అత్యధిక ప్రధాన పాత్ర నిర్వహించగలదని ఈవేళ ఉదయం ఇక్కడకు వచ్చిన చైనా ప్రధాన మంత్రి శ్రీ చౌ - ఎన్ - లై పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

ప్రధాని నెహ్రూ - ఆహ్వానంపై జెనీవానుంచి ప్రత్యేక విమానంలో ఈవేళ ఉదయం 7-10 గంటలకు ఇండియాకు వచ్చిన చైనా ప్రధాన మంత్రికి పాలమ్ విమానాశ్రయంలో బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వబడింది.

వివిధదేశాల దౌత్య ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వ మంత్రులు, అయిదు వేలమంది ప్రజలు విమానాశ్రయానికి వచ్చారు.

శ్రీ చౌ-ఎన్-లై విమానంలోనుండి దిగగానే ప్రధాని నెహ్రూతో కరచాలనంచేసి అభినందనలు తెలుపగానే "చౌ-ఎన్-లై జిందాబాద్" "భారత-చైనాల మైత్రి వర్ధిల్లాలి" అనే నినాదాలతో ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

పత్రికా గోష్ఠిలో ప్రకటన

విమానాశ్రయం వద్ద గుమిగూడిన దాదాపు వందమంది పత్రికా విలేఖరులకు శ్రీ చౌ - ఎన్ - లై అందజేసిన ప్రకటనలో ఇలా ఉంది:

"చైనాకు పొరుగుదేశంగా ఉన్న ఈమహత్తర దేశానికి ప్రధాని నెహ్రూ ఆహ్వానంపై రాగలిగినందుకు పెద్దగౌరవ విషయంగా భావించుతూ ఎంతేగానో ఆనందపడుతున్నా. చైనాప్రభుత్వం, చైనాప్రజల తరఫున భారతప్రభుత్వానికి, భారతప్రజలకు నా హృదయపూర్వక అభినందనాలను తెలియజేస్తున్నా.

"భారత ప్రభుత్వంతోనూ భారత ప్రజలతోనూ, తమకుగల స్నేహ సంబంధాలకు చైనా ప్రభుత్వం చైనా ప్రజలు అత్యధికమైన ప్రాముఖ్యత నిస్తారు. వందకోట్ల జనాభాను కలిగిన భారత - చైనా దేశాల సన్నిహిత మైత్రి ఆసియాలోనూ, ప్రపంచంలోనూ సుస్థిర శాంతిని నెలకొల్పడంలో అత్యంత ప్రధానమైన పాత్రను నిర్వహించగలదు.

"చైనా-భారతదేశాల మధ్య మైత్రి రోజురోజుకు వృద్ధి పొందుగాక!

"ఆసియా దేశాల ప్రజల ఐక్యత నానాటికీ అభివృద్ధిచెందుగాక!!

"ప్రపంచ శాంతి రోజు రోజుకు సుస్థిరపడుగాక!!!"

శ్రీ చౌ-ఎన్-లై యీ ప్రకటనను చైనాభాషలో చేయగా దానిని మొట్ట మొదట హిందీలోకి అనువదించి ఆ తరువాత ఇంగ్లీషులోకి అనువదించారు.

చైనా ప్రధాన మంత్రికి ఘనమైన స్వాగతం ఇచ్చేందుకు ఈవేళ ఉదయం ఆరుగంటలనుండి వివిధ దేశాల రాయబారులు, కేంద్ర ప్రభుత్వ మంత్రులు, ఉన్నతాధికారులు, పార్లమెంటు సభ్యులు విమానాశ్రయానికిరాసాగారు. న్యూఢిల్లీనుండి పాలమ్ విమానాశ్రయం వరకూవున్నదారులో ట్రాఫిక్ ఏర్పాట్లు పకడ్‌బందీగా జేయబడ్డాయి.

రాయబారులు, మంత్రులు, యితర ప్రముఖులు విమానాశ్రయంలో చౌ - ఎన్-లైకు ఇచ్చే స్వాగతంలో పాల్గొనేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి. ఇతర ప్రజలను దూరంగా నిలబెట్టారు. కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులు, కొంతమంది కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు ప్రజా సమూహంతోపాటు నిలబడి చైనా ప్రధాని విమానం దిగగానే జయజయ ధ్వానాలు చేశారు.

విమానంలోనుండి శ్రీ చౌ-ఎన్-లై దిగినవెంటనే ప్రధాని నెహ్రూతోనూ, ఇండియాలోని చైనా రాయబారితోనూ కరచాలనం చేశారు. ఆతరువాత ఆయనకు రాష్ట్రపతి మిలిటరీ కార్యదర్శి శ్రీ చటర్జీని పరిచయం చేశారు. ఆతరువాత శ్రీ చౌ-ఎన్-లై సైనికవందనం స్వీకరించి చేతికర్రతో నడిచివెళ్ళి సైనిక వందనం స్వీకరించారు.

ఆ తరువాత శ్రీ చౌన్-ఎన్-లైను వివిధ దేశాల రాయబారులు, భారత ప్రభుత్వ మంత్రులు, ఇతర ప్రముఖులూ ఉన్నచోటికి తీసుకొనివెళ్ళి వారందరినీ పరిచయం చేశారు. స్వాగతం ఇవ్వడానికి విమానాశ్రయానికి వచ్చిన వారిలో ఈజిప్ట్ రాయబారి, బ్రిటన్, సింహళం, హైకమిషనర్లు, ఆఫ్‌ఘనిస్తాన్, రష్యా, బర్మా, నెదర్‌లాండ్స్, నేపాల్, స్వీడన్, స్విజర్లాండ్, ఇండోనీషియా, జకోస్లోకియా, నార్వే, హంగెరీ, డెన్మార్కు, రాయబారులు, పాకిస్తాన్ రాయబార కార్యాలయోద్యోగి ఉన్నారు.

ఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయ ఉద్యోగులను, ఢిల్లీలోని చైనా ప్రముఖులను కూడా చౌ - ఎన్-లైకి పరిచయం చేశారు. కొంతమంది చైనా బాలబాలికలు ప్రధానికి పుష్పమాలలు వేశారు.

ప్రధాని నెహ్రూతోకలసి చైనా ప్రధాని నడుస్తూవుండగా "చౌ-ఎన్-లై జిందాబాద" "నెహ్రూ జిందాబాద్" "భారత - చైనాలమైత్రి వర్ధిల్లాలి" అనే నినాదాలు మార్మ్రోగాయి. శ్రీ చౌ-ఎన్-లై ప్రజల అభినందనలకు ప్రతి అభినందనలేస్తూ పత్రికాప్రతినిధులు కేటాయించిన స్థలానికి వెళ్ళారు. అక్కడున్న చిన్న ప్లాట్‌ఫారంపై ఎక్కి చైనా ప్రధాని తన ప్రకటనను చైనా భాషలో చదివారు. దానిని మొట్టమొదట హిందీలోకి ఆ తరువాత ఇంగ్లీషులోకి అనువదించారు.

అక్కడనుండి చైనా ప్రధాని భారత ప్రధానితోకలసి కారులో రాష్ట్రపతి భవనానికి వెళ్లారు.

శ్రీ చౌ-ఎన్-లై ఆగమనం, సైనిక వందన స్వీకరణ, పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగం — అన్నీ ఫిలిమ్ తీయబడినాయి. ఈ ఫిలిమ్‌లు చైనాకు, బ్రిటన్‌కు, అమెరికాకు విమానంలో పంపిస్తారు.

నెహ్రూ - చౌ-ఎన్-లైల సంప్రతింపుల ప్రాధాన్యత

ఢిల్లీ రాజకీయవర్గాల వ్యాఖ్యలపై పి. టి. ఐ. రాజకీయ విలేఖరి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 25

ఈవేళ పాలెంనుండి ఢిల్లీలో నెహ్రూ-చౌ-ఎన్-లైల మధ్య జరిగే సంప్రతింపులకు ఈ యేడాది లో ఏ రాజకీయ సంఘటనకూ లేనంత అత్యంత ప్రధాన్యతగలదని ఇక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నట్లు పి. టి. ఐ. వార్తా సంస్థ రాజకీయ విలేఖరి తెలుపుతున్నాడు.

భారత దేశాన్ని సందర్శించదలచిందిగా చైనా ప్రధానికి భారతప్రధాని చాలాకాలం క్రిందటనే ఆహ్వానం పంపినప్పటికీ అందుకు ఆయన సమ్మతి ఆకస్మాత్తుగానే వచ్చింది. అందువలన కొద్దిరోజులపాటు కొండలలో విశ్రాంతి తీసుకోడానికి నిర్ణయించుకొన్న నెహ్రూ తన కార్యక్రమాన్ని వెంటనే రద్దుచేసుకోవలసి వచ్చింది.

ఈ ఇద్దరు రాజకీయ నేతలు ఏ సమస్యలను గురించి మాట్లాడుతారో ఎవరికీ తెలియదు. కాని అంతర్జాతీయ సమస్యలన్నింటినీ, ముఖ్యంగా ఆసియా వ్యవహారాలను చర్చించగలరని ఇక్కడ అంతా అనుకొంటున్నారు.

ఉభయ దేశాల ప్రధాన మంత్రులు శాంతంగా వివిధ సమస్యలను గురించి చర్చించుకొనేందుకు బాగా సావకాశం ఉండే పద్ధతిలోనే ఢిల్లీలోని చౌ - ఎన్ - లై కార్యక్రమం నిర్ణయించబడింది.

చైనా ప్రధానమంత్రి ఢిల్లీ సందర్శించుచున్న ఘటనకు గల ప్రాముఖ్యతను గురించి రాజకీయ పరిశీలకులు అనేక విధాలుగా ఊహించుతున్నారు. అందులో కొన్ని ఈ క్రింది విధంగా ఉన్నాయి:

ఆసియా దేశాల వ్యక్తిత్వం

ఒకటి: సోదర ఆసియా దేశాల దృక్పథాలను అవగాహన చేసుకోడానికి చైనా ఎంతో ఆదుర్దాను చూపెడుతోంది రెండు: ఆసియాదేశాలు తాము ఒకటి అనే భావానికి వస్తున్నాయి: కలిసికట్టుగా వుండాలని ఉద్దేశపడుతున్నాయి. పశ్చిమ రాజ్యాలు చెప్పినట్లు ఇంకెంత మాత్రం తలూపరాదనే నిశ్చితాభిప్రాయానికి వస్తున్నాయి. మూడు: ప్రాక్ పశ్చిమ రాజ్యాలకు సంగమ స్థలంగా వున్న భారతదేశ ప్రాముఖ్యతను చౌ - ఎన్ - లై రాకమరింత స్పష్టం చేస్తున్నది. పశ్చిమ రాజ్యాలకు సన్నిహితంగా వుంటున్న భారతదేశం ప్రాక్-పశ్చిమ రాజ్యాల మధ్య సామరస్యాన్ని ఏర్పరచడానికి చాల ఉపయోగకరంగా వుండగలదు. అలాంటి భారత దేశంతో చైనా ముఖాముఖిని సంప్రదించడం ఇదే మొదటి సారి.

ఉభయుల మధ్య జరిగే సంప్రతింపులు ఎంత విశాల ప్రాతిపదికపై జరిగినప్పటికీ "ఆసియాకూటమి"ని నిర్మించే కూటమి ఆలోచనలలో ఉండిబోదని స్పష్టంగా చెప్పబడుతున్నది. ఎందువల్లనంటే భారత - చైనాలు రెండూ ఈ నినాదాన్ని మొట్ట మొదటినుండి వ్యతిరేకిస్తున్నాయి.

సోవియట్ యూనియన్, చైనాల సన్నిహిత సంబంధాలు కలిగి ఉండటాన్ని అందరూ తేలిగ్గా అర్థంచేసుకోగలరు. ఎందువల్లనంటే యూరోపియన్ దేశాల్లోకల్లా సోవియట్ రష్యా ఒక్కటే చైనామీద తదితర దేశాలపైన తనకుగల సార్వభౌమాధికారాన్ని వదులుకున్నది. అలా ఇతర యూరోపియన్ రాజ్యాలు చేయలేదు. వాటిబానిసత్వాన్ని ఆసియా దేశాలు పోరాడి వదలించు కోవలసి వచ్చింది.

చైనాప్రధాని చౌ-ఎన్-లై యువకుడుగా వున్నప్పటినుండి తన దేశ స్వాతంత్ర్య విప్లవోద్యమంలో పాల్గొన్నారు. భారతప్రధాని నెహ్రూ అంటే చౌ-ఎన్-లైకి చాల గౌరవమనికూడా ప్రతీతివుంది. నెహ్రూపట్ల చౌ-ఎన్-లైకుగల గౌరవానికి ఈక్రింది ఘటన పేర్కొనబడుతోంది:

1953 లో పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయంవారు భారత రిపబ్లిక్ దినోత్సవం జరుపుకుంటున్న సమయమది. ఆ ఉత్సవానికి చైనా ప్రభుత్వ ప్రతినిధులు శ్రీఘాలే ప్రధాన అతిథిగా విచ్చేశారు. ఆనాడు ప్రకాశం భారత-చైనా దేశాల అధిపతులు ఆరోగ్యాన్ని వాంఛించుతూ విందు ప్రారంభమైంది. కాని మరో, రాజేంద్రప్రసాద్‌ల పేర్లు ఉదహరించబడిన తరువాత శ్రీ చౌ-ఎన్-లై లేచి నెహ్రూ పేరునుకూడా ఉదహరించాడు. దీనికి అక్కడవున్నవారంతా ఆశ్చర్యపడ్డారు. ఎందువల్లనంటే రాజ్యాధిపతుల పేర్లుతోపాటు ఇతరుల పేర్లను ఉదహరించడం సంప్రదాయం కాదు. ఈ సంఘటన చౌ - ఎన్ - లైకి నెహ్రూ అంటే ఎంత గౌరవం వుందో తెలుపుతోంది:

1953 లో పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయంవారు భారత రిపబ్లిక్ దినోత్సవం జరుపుకుంటున్న సమయమది. ఆ ఉత్సవానికి చైనా ప్రభుత్వ ప్రతినిధులు శ్రీఘాలే ప్రధాన అతిథిగా విచ్చేశారు. ఆనాడు ప్రకాశం భారత-చైనా దేశాల అధిపతుల ఆరోగ్యాన్ని వాంఛించుతూ విందు ప్రారంభమైంది. కాని మరో, రాజేంద్రప్రసాద్‌ల పేర్లు ఉదహరించబడిన తరువాత శ్రీ చౌ-ఎన్-లై లేచి నెహ్రూ పేరునుకూడా ఉదహరించాడు. దీనికి అక్కడవున్నవారంతా ఆశ్చర్యపడ్డారు. ఎందువల్లనంటే రాజ్యాధిపతుల పేర్లుతోపాటు ఇతరుల పేర్లను ఉదహరించడం సంప్రదాయం కాదు. ఈ సంఘటన చౌ - ఎన్ - లైకి నెహ్రూ అంటే ఎంత గౌరవం వుందో తెలుపుతోంది.

ఏ యితర విదేశ రాజకీయ నేతకూ యివ్వని ప్రాముఖ్యతను చైనా పత్రికలు నెహ్రూ ప్రకటనలకు ఇస్తాయి.

చైనా ప్రజలపట్ల భారత ప్రజల గాఢ స్నేహభావం

వ్యక్తీకరించడానికి ప్రదర్శనలు జరపాలని కమ్యూనిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 24

ఆసియాలో శాంతిస్థాపనకు ఉభయ దేశాల ప్రధానులు చేస్తున్న కృషిని భారతి ప్రజలు బలపరుస్తున్నారని స్పష్టం చేయడానికిగాను చైనాప్రధాని చౌ - ఎన్ - లై భారతదేశంలో ఉన్న సమయంలో సభలు, ప్రదర్శనలు ఏర్పాటు చేయవలసిందిగా భారత కమ్యూనిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో ప్రజానీకానికి విజ్ఞప్తి చేసింది.

చైనా ప్రజలపట్ల భారతప్రజలగాఢ స్నేహభావాన్ని ఈ సభలు వ్యక్తీకరించగలవని, పొలిట్‌బ్యూరో పేర్కొన్నది.

"వచ్చే నాలుగు రోజులలో చౌ-ఎన్-లై ఢిల్లీలో వుంటారు. వియత్నాంలో యుద్ధం రేపిన ఆపదం, అమెరికా నాయకత్వం క్రింద పాశ్చాత్య రాజ్యాలు భగ్నంచేసిన కొరియా సంప్రతింపులను తిరిగి ఎలా ప్రారంభించడం, శాంతి విధానాన్ని అంతం చేయడానికి ఆసియా రాజ్యాలను, ప్రజలను ఎలా దగ్గరికి తీసుకురావడం - ఈ సమస్యలపైన మన ప్రధానితో చౌ-ఎన్-లై చర్చలు జరుపుతారు. ఈ సంప్రతింపులపైపు ప్రపంచ శాంతికాముక ప్రజానీకం ఆశతో, విశ్వాసంతో చూస్తున్నది."

రాష్ట్రపతితో చౌ-ఎన్-లై చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 25

నేటి ఉదయం ఇక్కడకు వచ్చిన చైనా ప్రధాని చౌ - ఎన్ - లై విదేశాంగ కార్యాలయంలో ప్రధాని నెహ్రూతో కలుసుకొన్నారు. అక్కడ 45 నిమిషాలపాటు వున్నారు. అనంతరం ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను దర్శించారు. అక్కడ చౌ-ఎన్-లై మామిడి పండ్లు రుచి చూచారు.

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌తో మధ్యాహ్నం 11 గంటలకు చౌ-ఎన్-లై కలుసుకున్నారు. తర్వాత ఆయన బయటకు వస్తున్నప్పుడు జనం గుమికూడి హర్షధ్వానాలు చేశారు.

ఆగ్రా వెళ్లి తాజమహల్ సందర్శిస్తారు.

భారత వైమానికుల సమర్థత

చౌ - ఎన్ - లై ప్రశంస

న్యూఢిల్లీ, జూన్ 25

భారతి పౌర విమానశాఖ సమర్థతను నేడు చైనా ప్రధాని చౌ-ఎన్-లై అభినందించారు.

విమానాశ్రయంలో దిగిన తర్వాత విమాన బోయెడు శ్రీ ఏ. సి. గుప్తాకు చైనా భాషలో వ్రాతేపూలకంగా చౌ-ఎన్-లై ధన్యవాదాలు అందజేశారు.

"నా ప్రయాణం ఉల్లాసంగా గడిచింది. ఇండియా ప్రభుత్వం అందజేసే ఈవిమానాన్ని పంపేందుకు నేను

(మిగతా 4వ పేజీలో)

1954 జూన్ 26 శనివారం
జయ సంవత్సర
జ్యేష్ఠ బహుళ
ఏకాదశి రా. 2-22
అశ్వని ఉ. 7-38

విశాలాంధ్ర

26-6-54 శనివారం

నందికొండ

నందికొండ ప్రాజెక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేరుస్తారా లేదా? చేరిస్తే పని ఎప్పుడు ప్రారంభిస్తారు? ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుంది? అనే అనుమానాలు ఆంధ్ర ప్రజల్ని చాల ఆందోళన పరుస్తున్నాయి.

భోస్లా కమిటీ నందికొండ ప్రాజెక్టును సిఫార్సుచేసిన నాటి నుంచీ కేంద్రం ఏదో ఒకసాకు చూపిస్తూ, జాగు చేస్తున్న మూలంగా ఆంధ్ర ప్రజకిలా ఆందోళన కల్గడంలో ఆశ్చర్యం ఏమీలేదు.

ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ ఇటీవల వెల్లడిస్తున్న అభిప్రాయాలు కూడా యీ అనుమానాలను బలపరుస్తున్నాయి.

నందికొండ ప్రాజెక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్పించి, పని ప్రారంభించవలసిందిగా ఆంధ్ర పార్లమెంటు సభ్యులు రాయబారం వెళ్ళితే, ఆహార విషయికంగా భారత దేశం స్వయం సమృద్ధిని సంపాదించుకుంది కాబట్టి. ఇక ప్రాజెక్టులకోసం ప్రభుత్వం డబ్బు ఖర్చుపెట్టదని ఆయన ఖండితంగా జవాబిచ్చారు.

ఈ అభిప్రాయాన్ని మనస్సులో పెట్టుకునే, ఆంధ్రదేశంలో పర్యటిస్తున్నప్పుడుకూడా "నందికొండ ఒకటే ఏమిటి! తుంగభద్ర ఎగువకాల్వ. సిద్ధేశ్వరం, పులిచింతల – అన్నీ మొదలెట్టాల్సిందే"నని ఒక చోటా, "కేంద్రం రు. 12 కోట్లు యిస్తుంది; మిగతాది రాష్ట్రం భరిస్తే, నందికొండను మొదలెడ్తాం" అని యింకోచోటా, ఆయన జవాబులు చెబుతూ వచ్చారు.

ఇవన్నీ నందికొండ ప్రాజెక్టును మొదలెట్టకుండా, కాలయాపన చేయడానికి చెప్పే కబుర్లేగాని, హేతువాదానికి నిలిచేవి మాత్రం కావు

నందికొండ ప్రాజెక్టుకీ – తుంగభద్ర హైలెవెల్, సిద్ధేశ్వరం, పులిచింతల ప్రాజెక్టులకీ పోటీపెట్టి, ఆంధ్రప్రజల్ని గందరగోళ పర్చాలన్న కుతంత్రం తప్ప, వీటిలో ఒకదానికీ మరో దానికీ గల వైరుధ్యం ఏమిటో మాకు బోధపడటం లేదు.

తుంగభద్ర ఎగువ కాలవ అనేది తుంగభద్ర ప్రాజెక్టులోని భాగం. ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం అందులో ఒక భాగమైన దిగువ కాలవను మాత్రం పూర్తిచేసి, రెండో భాగమైన ఎగువ కాల్వను పూర్తి చేయకుండా ఇన్నాళ్లుగాక్కిపెట్టింది. దాన్ని ఆ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వం పూర్తిచేసి తీరాలేగాని, కృష్ణపై ప్రాజెక్టుకీ దానికీ ఎందుకు పోటీపెట్టాలి? కావాలని ఒకదానికొకటి పోటీ ఉన్నట్లు చిత్రించి, ఆంధ్రప్రజల్లో చీలికలు తేవాలన్న దుర్బుద్ధి తప్ప ఇందులో ఇంకో కారణ మేమీలేదు.

అలాగే సిద్ధేశ్వరం విషయం కూడా. భోస్లా కమిటీ సూచించినట్లు కె. సి. కెనాలును కి మోడలు చేస్తే, 6 వేల క్యూసెక్కులనీటిని నష్టపుచేసి, 5 లక్షల ఎకరాలను సాగులోకి తేవచ్చే! నందికొండకీ దానికీ పోటీ ఏమిటి?

ఇక పులిచింతల అంటారా! దానికి యిప్పుడొచ్చిన తొందరేమీలేదే! ఇప్పటి కృష్ణాడెల్టాలోని రెండో పంటకు నీరు సప్లై చేసే టెర్మినల్ రిజర్వాయరుగా దాన్ని తర్వాత కట్టవచ్చుగదా! వీటితో పోటీ పెట్టకుండా నందికొండ ప్రాజెక్టునెందుకు మొదలెట్టకూడదు?

ఇలాగే "కేంద్రం 12 కోట్లు యిచ్చింది; మిగతాది రాష్ట్రం భరిస్తుందా?" అని అడగటం కూడా అసంబద్ధంగానే వున్నది. దామోదర్ వాలీప్రాజెక్టుకూ భాక్రానంగల్ ప్రాజెక్టుకూ ఖర్చంతా కేంద్రమే భరించిందే! 5 ఆంధ్ర జిల్లాల్లో 43 లక్షల ఎకరాలను సాగులోకి తెస్తూ, లక్షకిలోవాట్ల విద్యుచ్ఛక్తిని సప్లైచేసి పారిశ్రామికాభివృద్ధికి కూడా దోహదమిచ్చే నందికొండప్రాజెక్టును కేంద్రమే ఎందుకు కట్టించరాదు?

అందుచేత ఈ అసంబద్ధమైన వాదనల్ని ఆర్థికమంత్రి దేశముఖూ, కేంద్ర ప్రభుత్వమూ కట్టిపెట్టాలి.

ఈ కుంటిసాకు లన్నిటికీ మూలం "ప్రాజెక్టులు యిక మన దేశానికి అక్కర్లేదన్న" వాదన. దీన్ని కేంద్రం వదలిపెట్టాలి.

ఇలాంటి తప్పుడు వాదనలతో ప్రభుత్వం ప్రాజెక్టుల్ని కట్టడమే మానేస్తే వ్యావసాయికంగానూ, పారిశ్రామికంగానూ భారతదేశం చాల అధోగతికి పోవలసి వస్తుందని కేంద్రం గుర్తించాలి. ప్రాజెక్టుల్ని కట్టి భారతదేశాన్ని సస్యశ్యామలం చేసి, ప్రజల కొనుగోలు శక్తిని అధికంచేసిననాడే దేశాన్ని పారిశ్రామికంగా కూడ అభివృద్ధిపొందించడం సాధ్యపూతుందన్న విషయం అందరూ అంగీకరించేదే. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర దేశంపైనవతితల్లిప్రేమచూపెట్టక సకలార్థ సాధకమైన నందికొండ ప్రాజెక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలోచేర్చి, పని ప్రారంభించాలి.

ఈ సందర్భంలో ఆంధ్ర ప్రజలకు మా విజ్ఞప్తి ఒక్కటే: ప్రభుత్వ వాలకం చూస్తే నందికొండ ప్రాజెక్టుకు స్వస్తిచెప్పేట్టట్టే ఉంది. ఇటు మన ఆంధ్ర మంత్రుల వాలకం చూస్తే నందికొండ, సిద్ధేశ్వరం, తుంగభద్ర ఎగువకాల్వ, వంశధార అన్నీ ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేరతాయని అందర్నీ బులిపించి మభ్యపెట్టాలని చూస్తున్నట్టు కన్పడుతోంది. ఇన్నాళ్లుగా యీ ఉభయ ప్రభుత్వాలూ అవలంబిస్తున్న విధానాన్ని బట్టిచూస్తే కాంగ్రెసు ప్రభుత్వం నందికొండ సమస్యను వెనక్కు నెట్టడానికేనిశ్చయించుకున్నట్లు కనబడుతూంది.

అందుకని ఆంధ్ర ప్రజలు అప్రమత్తులై ఉండాలి. ఇతర రాష్ట్రాల్లో చాలా మూలాలేని ప్రాజెక్టుల్ని కట్టడానికి అంగలారుస్తున్న ప్రభుత్వం ఆంధ్ర దేశాన్ని బంగరు గడ్డగా రూపొందించే నందికొండ విషయంలో యింత విచక్షణ ఎందుకు చూపుతున్నదో తేల్చుకోవాలి, అందుకు తీవ్రమైన ఆందోళన చేయాలి. ఆంధ్ర ప్రజలు దృఢ్య కంఠంతో సాగించే యీ ఆందోళనలో రెండుసార్లు ఇండియా భూభాగంమీదుగా ఫ్రెంచి సైన్యాలు వెళ్ళడానికి అనుమతింపబడింది. మన విమానాశ్రయం అందుకు ఉపయోగించబడింది.

ఫ్రెంచి ఇండియా స్థావరాలపై ఇండియాకు నిజమైన అధికారంవుందనే ప్రాతిపదికపై సాగే సంప్రతింపులు మాత్రమే ఫలవంతమవుతాయని ఫ్రెంచి ఇండియా కమ్యూనిస్టు పార్టీ చేసిన హెచ్చరిక సరయైందని ఇప్పుడు ఋజువైంది."

ప్రజా సోషలిస్టుపార్టీ చర్యలను ప్రస్తావించి, అది అమెరికా సామ్రాజ్యవాదుల బలహీనతను పాటించి పని చేస్తున్నదని, ఫ్రెంచి ఇండియా విముక్తి ఉద్యమానికి ద్రోహం చేస్తున్నదని శ్రీ సుబ్బయ్యగారు చెప్పారు. యస్. ఆర్. సుబ్రమణ్యం అను ప్రజాసోషలిస్టు నాయకుడు నేటికీ పుదుచ్చేరిలో వుంటున్నాడని, అతనిపై ఫ్రెంచివారు ఎలాంటి నిర్బంధాలు ప్రయోగించడంలేదని ఆయన వెల్లడించారు.

యానాం ప్రజాసీకం నిర్భయంగా నిలబడాలని, యానాం లీసీకరణకై ఆంధ్ర ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లీసీకరణకోసం యానాం ప్రజలు ఆందోళన చేయవలసి వుంటుందని చెప్పారు. లీసీకరణ జరిగినతాడే యానాం ప్రజాసీకం తామే కొత్తగా సంపాదించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోగలరన్నారు.

జమీందారీల రద్దు

అనంతరంశిస్తుబకాయిల వసూళ్లు

ఆంధ్రప్రభుత్వ ప్రకటన

కర్నూలు, జూన్ 19

జమీందారీల రద్దు అనంతరం శిస్తు బకాయిపడిన వైశాఖంగనుండి 1954 ఏప్రిల్ నెలాఖరుకు రు 76,02,857/-లు ప్రభుత్వం వసూలు చేసింది. ఆ మొత్తంలో రు 65,91,401/- లు భూస్వాములకు రొఖ్కరూపంలోగాని లేక వారు ప్రభుత్వానికి ఇవ్వవలసిన బకాయిల మినహాయింపు రూపంలోగాని చెల్లించబడ్డాయని ప్రభుత్వం వివరాలతో ఒక ప్రకటనలో తెలియజేసింది.

నందికొండపై సాంకేతిక సంఘం పరిశీలన

వెన్నేటివారి ప్రకటన

కర్నూలు, జూన్ 24

నందికొండ ప్రాజెక్టును గురించి ప్లానింగ్ కమిషన్ సాంకేతిక సంఘం పరిశీలిస్తున్నదని ఆంధ్ర ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నేడు ఇక్కడ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించవలసిన అవసరం గురించి తాము ఢిల్లీలో వున్నపుడు అధికారులకు విశదపర్చామని చెప్పారు. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో నందికొండ ప్రాజెక్టు చేర్చబడుతుందని విశ్వాసం వెలిబుచ్చారు.

వంశధార, తుంగభద్ర ఎగువకాల్వ స్కీములు కూడా ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడవచ్చునని విశ్వాసంగా తెలిపారన్నారు.

అమెరికా పిలిపైన్లు పరస్పర రక్షణ సంఘం

నిర్మాణానికి ఉభయప్రభుత్వాల ప్రయత్నాలు

వాషింగ్టన్, జూన్ 23

అమెరికా, ఫిలిప్పయిన్ ప్రభుత్వాలు పరస్పర రక్షణ సంఘాన్ని వెంటనే ఏర్పరచుకొనేటందుకై ఒకరి అభిప్రాయాల నొకరికి తెలుపుకొంటూ లేఖలు వ్రాసుకొన్నాయి.

ఈ సంఘాన్ని రెండు దేశాలమధ్య జరిగిన పరస్పర రక్షణ ఒడంబడికక్రింద ఏర్పరచుకొంటారు.

అమెరికా తనలేఖలో ప్రస్తుతంవున్న అంతర్జాతీయ పరిస్థితులదృష్ట్యా ఈ సంఘాన్ని ఏర్పరచడం అవసరమని వ్రాసింది.

అమెరికా విదేశాంగమంత్రి, ఫిలిప్పయిన్ విదేశాంగ మంత్రులతోగాని, లేక వారి ప్రతినిధులతోగాని ఈ సంఘం ఏర్పడుతుంది. రెండు పక్షాలలో ఎవరు కోరినా సంఘం సమావేశం అవుతుంది.

తూర్పు జర్మనీ చైనాలమధ్య ఒడంబడిక

శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞాన వినిమయంకోసం

హాంకాంగ్, జూన్ 23

చైనా, తూర్పు జర్మనీల మధ్య శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞాన వినిమయానికై పెకింగ్‌లో ఒక ఒడంబడిక చేసుకొన్నట్లు నవచైనా వార్తాసంస్థ తెలుపుతూంది.

సాముదాయిక భూముల అమ్మకం చెల్లదని తీర్పు

కొత్తపల్లి, వినగడప గ్రామాలలో

తిరువూరు, జూన్ 21

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా కొత్తపల్లి, వినగడప గ్రామాలలో ఎస్టేటు జమీందారిణి శ్రీమతి మంత్రిప్రగడ లక్ష్మీనరసమ్మగారు గత సంవత్సరం సాముదాయక భూములు సుమారు 180 ఎకరాలు బీళ్ళను కొందరు పెద్ద రైతులకు అమ్మి అన్యాక్రాంతం చేయడం జరిగింది.

ఆ అమ్మకం చెల్లకూడదని పై గ్రామాల రైతు కూలీలు ఆందోళన సాగించి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది.

180 ఎకరాల అమ్మకం చెల్లదని ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవలసి వుంటుందని తీర్పు చెప్పబడింది.

పోలాపూర్‌లో ఒక నూతన వైద్య కళాశాలను ఈ యేడాదినుండి ప్రారంభిస్తున్నారు.

పైన మీదే నందికొండ ప్రాజెక్టు యొక్క భవిష్యత్తంతా ఆధారపడివుందని మా హెచ్చరిక.

నందికొండ ప్రాజెక్టు కమిటీ నాయకులు కేంద్ర ఆర్థికమంత్రికి సమర్పించిన మెమోరాండంలో తెలిపినట్లు కాంగ్రెసు ప్రభుత్వపు బజాయితీకి నందికొండ ప్రాజెక్టు ఒక పరీక్ష.

నవచైనా రాజ్యాంగచట్టం ముసాయిదా (3)

పౌరుల ప్రాథమిక హక్కులు, బాధ్యతలు

వాక్‌భా పత్రికా స్వాతంత్ర్యాలకు గ్యారంటీ

నవచైనా రాజ్యాంగచట్టం ముసాయిదాలో పౌరుల ప్రాథమిక హక్కులు, బాధ్యతలను గురించిన మూడవ అధ్యాయం పూర్తిపాఠాన్ని దిగువ యిస్తున్నాం.

చైనా ప్రజారిపబ్లిక్‌లోని పౌరులందరూ చట్టరీత్యా సమానులు.

18 ఏండ్ల వయస్సుగలవారంతా – వారు ఏ జాతికిచెందినా, ఏ తెగకు చెందినా, ఏ వృత్తిలోఉన్నా, స్త్రీలైనా పురుషులైనా, ఏ వర్గంలో జన్మించినా, ఏమత విశ్వాసానికిచెందినా, ఎంత విద్యార్హతయి ఉన్నా, ఆస్తి ఎంత ఉన్నా, ఎంతకాలంనుంచినివసిస్తున్నా – ఎన్నికోడానికీ ఎన్నికోబడ్డానికీ హక్కును కలిగియుంటారు. పిచ్చివాళ్లు, చట్టం ప్రకారం ఎన్నికోడానికీ ఎన్నికోబడ్డానికీ హక్కులేని వారు మాత్రమే మినహాయింపబడతారు.

పురుషులతోబాటు స్త్రీలు ఎన్నికోడానికీ ఎన్నికోబడ్డానికీ సమాన హక్కును కలిగియుంటారు.

వాక్‌భా పత్రికాస్వాతంత్ర్యం

చైనా ప్రజారిపబ్లిక్ పౌరులకు వాక్స్వాతంత్ర్యం, పత్రికాస్వాతంత్ర్యం, సమావేశ స్వాతంత్ర్యం, ఊరేగింపులు–ప్రదర్శనలు జరుపుకునే స్వాతంత్ర్యం ఉంటుంది. ఈ స్వాతంత్ర్యాలను అనుభవించడానికి కావలసిన భౌతిక పరిస్థితులన్నిటినీ ప్రభుత్వం కల్పిస్తుంది.

చైనా ప్రజారిపబ్లిక్ పౌరులు ఏ మత విశ్వాసాన్నైనా కలిగియుండడానికి స్వేచ్ఛ ఉంటుంది.

చైనా ప్రజారిపబ్లిక్ పౌరులు వ్యక్తిగత స్వేచ్ఛకు ఎవ్వరూ భంగం కలిగించకూడదు. న్యాయస్థానం యొక్క నిర్ణయంగాని, ప్రాక్యురేటర్ అనుమతిగాని లేనిదే చైనా పౌరులెవరూ అరెస్టుచేయబడకూడదు.

చైనా ప్రజా రిపబ్లిక్ పౌరులయిందు కాపాడబడతాయి. ఒకరిలో ఒకరు జరుపుకునే ఉత్తర ప్రత్యుత్తరాల గోప్యతను చట్టం కాపాడుతుంది.

పౌరులందరూ దేశంలో ఎక్కడైనా స్థిరనివాస మేర్పరచుకోవచ్చు; లేదా మరొక చోటికి వెళ్ళి నివసించవచ్చు.

పనిచేసుకొనే హక్కు

చైనాప్రజారిపబ్లిక్ పౌరులకు పని చేసుకునే హక్కు ఉంటుంది. జాతీయ ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధిచేస్తూ, క్రమక్రమంగా ఉద్యోగాలు కల్పిస్తుంది. ఈ హక్కును అనుభవించేందుకు వీలుగా కార్మికుల జీతాలను, వారి జీవిత పరిస్థితుల్ని పెంపొందిస్తుంది.

చైనా ప్రజారిపబ్లిక్‌లో కష్టజీవులు విశ్రాంతితీసుకోడానికి హక్కు ఉంది. ప్రభుత్వం పని గంటలను నిర్ణయించి, కార్మికులకూ ఆఫీసు పనివారికీ సెలవుల ప్రణాళిక అమలు జరుపుతుంది. కష్టజీవులు తగిన విశ్రాంతి తీసుకోడానికీ, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోడానికీ అవసరమయే భౌతిక పరిస్థితులను క్రమక్రమంగా పెంపొందిస్తుంది.

వృద్ధాప్యంలోను, వ్యాధిగ్రస్తులైనప్పుడు, శక్తిహీనులైనప్పుడు ధన సహాయం పొందే హక్కు కష్టజీవులందరికీ ఉంటుంది. ఈ హక్కును అనుభవించేందుకు వీలుగా ప్రభుత్వం సాంఘిక భీమా పద్ధతిని, సహాయ కార్యక్రమాల్ని, ప్రజారోగ్య సౌకర్యాలనూ అమలు జరుపుతుంది.

ప్రజల సాంస్కృతికాభివృద్ధికి హామీ

చైనా ప్రజారిపబ్లిక్‌లోని పౌరులు విద్యనభ్యసించడానికి హక్కు ఉంటుంది. ఈ హక్కును అనుభవించడానికి వీలుగా ప్రభుత్వం పాఠశాలలు మొదలైన విద్యా సాంస్కృతిక సంస్థలను క్రమక్రమంగా అభివృద్ధి చేస్తుంది.

యువకుల శారీరిక, మానసికాభివృద్ధికి కల్గు ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహిస్తుంది.

చైనా ప్రజా రిపబ్లిక్ పౌరులు శాస్త్రీయ పరిశోధనల్లోను, సాహిత్య రచనల్లోను, తదితర సాంస్కృతిక కార్యకలాపాల్లోను కృషి సల్పడానికి స్వాతంత్ర్యం ఉంటుంది. అట్టి స్వాతంత్ర్యాన్ని ప్రభుత్వం గ్యారంటీ చేస్తుంది. అట్టి కార్యకలాపాల్లో పాల్గొనే వారందరికీ సృజనాత్మకకృషికి ప్రభుత్వంప్రోత్సాహమిస్తుంది; సహాయం చేస్తుంది.

స్త్రీలకు సమాన హక్కులు

చైనా ప్రజారిపబ్లిక్‌లో స్త్రీలకు ఆర్థిక, రాజకీయ, సాంఘిక, సాంస్కృతికరంగాలన్నిటిలో పురుషులతోబాటు సమాన హక్కులుంటాయి.

వివాహాన్ని, కుటుంబాన్ని, మాతా శిశువుల్ని ప్రభుత్వం కాపాడుతుంది.

ప్రభుత్వంమీద ఫిర్యాదు చేసే హక్కు

చైనా ప్రజా రిపబ్లిక్ పౌరులు ఏ స్థాయికి చెందిన ప్రభుత్వ సంస్థలమీదనైనా, ఏ ప్రభుత్వోద్యోగి చట్ట ధిక్కారం చేసినందుకు లేదా విధి నిర్వహణలో అశ్రద్ధ చూపినందుకు మీదనైనా లిఖితపూర్వకంగాగాని, నోటిమాట ద్వారాగాని ఫిర్యాదు చేయడానికి హక్కు ఉంటుంది. ప్రభుత్వోద్యోగుల కల్లతనం హక్కులకు భంగం కలిగినప్పుడు ప్రతి పౌరుడు నష్టపరిహారం పొందడానికి హక్కు ఉంటుంది.

విదేశాలలో నివసించే చైనా ప్రజల హక్కులను, ప్రయోజనాలను చైనా ప్రజా రిపబ్లిక్ రక్షిస్తుంది.

విదేశ రాజ్యాల పౌరులెవరయినా ఒక న్యాయసమ్మతమైన ఆశయాన్ని బలపరచినందుకు, లేదా శాంతి ఉద్యమంలో పాల్గొన్నందుకు, లేదా శాస్త్రీయ పరిశోధనలు చేసినందుకు నిర్బంధాలకు లోనైనప్పుడు అట్టివారు యితర దేశాల్లో తలదాచుకునేందుకు గల హక్కును చైనా ప్రజా రిపబ్లిక్ గుర్తిస్తుంది.

పౌరవిధులు

చైనా ప్రజా రిపబ్లిక్ పౌరులందరూ రాజ్యాంగచట్టానికీ, శాసనాలకూ బద్ధులై వుండాలి. కార్మిక శిక్షణను పాటించాలి. శాంతి భద్రతలను కాపాడాలి. సాంఘిక నీతిని గౌరవించాలి.

చైనా ప్రజారిపబ్లిక్‌కి చెందిన ఆస్తి పవిత్రమైనది. దాన్ని ఎవరూ పాడుచేయకూడదు. దాన్ని గౌరవించడం, కాపాడ్డం ప్రతిపౌరుని విధి.

చైనా ప్రజారిపబ్లిక్‌కి చెందిన ప్రతి పౌరుడు చట్టం ప్రకారం పన్నులు చెల్లించాలి.

చైనా ప్రజారిపబ్లిక్ పౌరులందరూ తమ మాతృభూమిని రక్షించుకోవడం వారి పవిత్రకర్తవ్యం.

చట్టంప్రకారం పౌరులు సైనికసేవ చేయడంతమపవిత్రధర్మమునిగుర్తించాలి.

నాల్గవ అధ్యాయం: పతాకం, ప్రభుత్వ చిహ్నం, రాజధాని

చైనా ప్రజారిపబ్లిక్ యొక్క జాతీయపతాకం అయిదు నక్షత్రాలతో కూడిన ఎర్రజెండా.

ప్రభుత్వచిహ్నం యీ క్రిందివిధంగా ఉంటుంది: అయిదునక్షత్రాల వెలుగులో మధ్యగా తియాన్ ఆన్ మెన్; చుట్టూధాన్యపు కంకుల వలయం; క్రింద పళ్ళచక్రం.

చైనా ప్రజారిపబ్లిక్ రాజధాని పెకింగ్.

గమనిక: చైనా రాజ్యాంగంలోనూ 'చైనా' అనగా రాష్ట్రానికీ కాంటికీ మధ్యఉండే పరిపాలకప్రాంతం; హిసియాంగ్ అంటే అనేక గ్రామాలతోకూడి ఉండే పరిపాలకప్రాంతం.

(సమాప్తం)

ఇండియా భూభాగంపై ఫ్రెంచి సైన్యాల తిప్పట

అమెరికా ప్రోత్సాహంపై జరిగిందని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సుబ్బయ్య వెల్లడి

మద్రాసు, జూన్ 23

ఇండియా భూభాగంపై ఇటీవల ఫ్రెంచి సైన్యాలు తిప్పవేయడానికి అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రోత్సాహం కలదని హెచ్చరిస్తూ, ఫ్రెంచి ఇండియా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వి. సుబ్బయ్యగారు ఈదిగువ ప్రకటన చేశారు. (నిన్నటి సంచికలో కొన్ని వివరాలు ఇవ్వబడ్డాయి)

"పుదుచ్చేరిలో ఫ్రెంచి సైన్యాలు తిప్పవేయడం, అమెరికానుండి మందుగుండు సామగ్రి సరఫరా కావడం – ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ఇండియా భూభాగంనుండి వెళ్ళిపోకూడదనే దృఢనిశ్చయంతో వున్నారని నిస్సందేహంగా – రుజువుచేస్తాయి. ప్యారిస్ సంప్రతింపులు ఫ్రెంచి సామ్రాజ్యవాదులు గుక్కతిప్పుకోడానికి వేసిన ఎత్తులు తప్ప మరేమీ కావు. ఇక్కడ తమ సాయుధ సైన్యాలను గట్టి పరచుకొని, ఫ్రెంచి ఇండియా ప్రజానీకాన్ని రక్తంలో ముంచెత్తాలని వారి ఉద్దేశం. ఫ్రెంచి యూరోపియన్ సిబ్బందికి రక్షణ కల్పించేనిమిత్తం సైన్యాలను పంపించామని ఫ్రెంచి ప్రభుత్వం చెప్పే మాటలు కేవలం హాస్యాస్పదంగా కనిపిస్తాయి.

ఇటీవల ఇండియా భూభాగంపై ఫ్రెంచి సైన్యాలు తిప్పవేశాయి. దీనితో అమెరికా సామ్రాజ్యవాదుల దుష్ట పన్నాగం ప్రారంభమైంది. ఫ్రెంచి ఇండియా స్థావరాలను యుద్ధ కేంద్రాలుగా మార్చివేయాలని వారి ఉద్దేశం. తద్వారా ఇండియా ప్రభుత్వాన్ని వెన్నుపోటు పొడవాలని వారు ప్రయత్నిస్తున్నారు. జూన్ 16 వ తేదీన పుదుచ్చేరికి కొన్ని మందుగుండు సామగ్రి పెట్టెలు వచ్చాయి. వాటిపై "అమెరికన్ స్టోర్స్" అనే చీటీలు అతికించబడ్డాయి. అమెరికా ప్రభుత్వానికి రక్తదాహంవుందని ఇదిరుజువు పరుస్తుంది. ఫ్రెంచి సైన్యాలు, మందుగుండు సామగ్రి – కొందరైన వాటిని ఫ్రెంచి స్థావరాలలోనికి జేరనేయడానికి పాకిస్తాన్ పూర్తిగా తోడ్పడుతుందని నిర్మొహమాటపు వర్గాల ద్వారా తెలుస్తున్నది.

అమెరికా ప్రత్యక్ష జోక్యం

అమెరికా ప్రభుత్వం ఫ్రెంచి ప్రభుత్వం ద్వారా మన ఇండియా భూభాగంపై ప్రత్యక్షజోక్యం కల్పించుకొంటున్నది. ఇది మనదేశ సర్వస్వతంత్ర ప్రతిపత్తికి, శాంతికి భంగకరం కాగలదు. ఇండియా ప్రజలు దీనిని సహించబాలరు. మనదేశంలో తక్షణమే అన్ని ప్రజాస్వామిక పక్షాలతోటి, ప్రజలతోటి ఒక బలీయమైన ఐక్య ఉద్యమం ఏర్పడాలి. ఇండియా భూభాగంపై యుద్ధ కేంద్రాలు స్థాపించకోవాలని అమెరికాచేసే కుట్రలను మొగ్గలోనే తుంచి పారవేయడానికై ఇండియా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొనేటట్లు చేయాలి.

ఫ్రెంచి ఇండియా ప్రజలు ఐక్యంగా నిలచి, ఈ చారిత్రాత్మక సందర్భంలో ఎన్ని త్యాగాలు చేయడానికైనా సిద్ధపడాలి. ఇండియా భూభాగంకుండ విదేశీయులను పారదోలడంలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలి.

ఇండియా ప్రభుత్వం ఈ దిగువ చర్యలు తీసుకోవాలని ఫ్రెంచిఇండియా కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి చేస్తున్నది.

ఫ్రెంచి స్థావరాలనుండి తక్షణం ఫ్రెంచి సైన్యాలను తరలించేట్లు ఆ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. ఇండియా భూభాగంపై ఇకమీదట ఫ్రెంచి సైన్యాలను తిప్పవేయనీయరాదని ఆ ప్రభుత్వాన్ని హెచ్చరించాలి. ఇక ఎంతమాత్రం ఆలస్యం లేకుండా విముక్తిప్రాంతాలన్నిటిని విలీనం చేసుకోవాలి. ఫ్రెంచి ఇండియాలో సాగుతున్న ఉద్యమాన్ని వ్యవస్థీకృతపరచేటందుకు, ఎలాంటి విచక్షణ లేకుండా అన్ని నిధాలతోడ్పడాలి."

పంచవర్ష ప్రణాళిక అమలులో వున్న ప్రతి నిరుద్యోగం పెరుగుతున్నదని. ప్రజల కొనుగోలుశక్తి తగ్గుతున్నదని అనార్య కృషలాని వ్యాఖ్యానించారు.

ఫ్రెంచి-ఇండియా సోషలిస్టులకు అమెరికా మద్దతు

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సుబ్బయ్యగారి వెల్లడి

మద్రాసు, జూన్ 21

అమెరికా సామ్రాజ్యవాదులు ఒకవైపున ఫ్రెంచి సామ్రాజ్యవాదులకు తోడ్పడుతూ, వేరొక వైపున ఫ్రెంచి ఇండియా ప్రజల పోరాటాన్ని భగ్నపరిచే ఉద్దేశంతో ఇండియాలోని తమ ఏజంట్లద్వారా ఫ్రెంచి స్థావరాలలోని సోషలిస్టులను దువ్వుతున్నారని ఫ్రెంచి ఇండియా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సుబ్బయ్యగారు నేడొక ప్రత్యేక 'ఇంటర్వ్యూ'లో తెలియజేశారు.

శ్రీ సుబ్బయ్యగారు ఇంకా యిలా చెప్పారు:

"ఈ సోషలిస్టులు పుదుచ్చేరి చుట్టుపట్లనున్న విముక్త ప్రాంతాలలో గూండా రాజ్యాన్ని స్థాపించారు. కమ్యూనిస్టులూ, కమ్యూనిస్టు సానుభూతిపరులందరూ అరెస్టు చేయబడి, అణచివేయబడ్డారు. ఇటీవల విముక్తి గావించబడిన యానాంను స్వాధీనపరచు కొనవలసిందిగా సోషలిస్టుల తమ ప్రతినిధి నొకరిని పంపినట్లు తెలిసింది.

ఫ్రెంచి ప్రభుత్వం ఒకవైపున సంప్రతింపులు సాగిస్తూ, వేరొక వైపున పోలీసు బలగాన్ని పెంచుతున్నది. పోలీసులకు ఒక్కొక్కరికి రెండు చేతి బాంబులు, ఒక రైఫిల్ చొప్పున ఇవ్వబడ్డాయి. ఒక సెకెండట రెండు దఫాలు మందుగుండు సామగ్రి దిగుమతి జేసుకోబడింది. ఈనెల 18వ తేదీన 56 మంది సైనికులు, పదిమంది ఆఫీసర్లు దిగారు. అమెరికన్ చీటీలు అతికించబడిన మందుగుండు సామగ్రి పెట్టెలు 61 ఇక్కడికి జేరజేయబడ్డాయి. ఈ సైనికులనూ, మందుగుండు సామగ్రిని ఇండోచైనాకు పంపాలని వారి ఉద్దేశం.

దిగుమతి నిర్బంధాల సడలింపు

ఇండియా ప్రభుత్వం దిగుమతి నిర్బంధాలను సడలించింది. అందుకల్ల ఒక వారంలోనే ముప్ఫయిలక్షల రూపాయల విలువగల సరుకులు దిగుమతిచేసుకోబడ్డాయి. పుదుచ్చేరిలో వున్న ఫ్రెంచి సైనికులను ధనుష్కోడిగుండా ఇండోచైనాకు పంపించారు. వెనకటి వేలలో రెండుసార్లు ఇండియా భూభాగంమీదుగా ఫ్రెంచి సైన్యాలు వెళ్ళడానికి అనుమతింపబడింది. మన విమానాశ్రయం అందుకు ఉపయోగించబడింది.

ఫ్రెంచి ఇండియా స్థావరాలపై ఇండియాకు నిజమైన అధికారంవుందనే ప్రాతిపదికపై సాగే సంప్రతింపులు మాత్రమే ఫలవంతమవుతాయని ఫ్రెంచి ఇండియా కమ్యూనిస్టు పార్టీ చేసిన హెచ్చరిక సరయైందని ఇప్పుడు ఋజువైంది."

ప్రజా సోషలిస్టుపార్టీ చర్యలను ప్రస్తావించి, అది అమెరికా సామ్రాజ్యవాదుల బలహీనతను పాటించి పని చేస్తున్నదని, ఫ్రెంచి ఇండియా విముక్తి ఉద్యమానికి ద్రోహం చేస్తున్నదని శ్రీ సుబ్బయ్యగారు చెప్పారు. యస్. ఆర్. సుబ్రమణ్యం అను ప్రజాసోషలిస్టు నాయకుడు నేటికీ పుదుచ్చేరిలో వుంటున్నాడని, అతనిపై ఫ్రెంచివారు ఎలాంటి నిర్బంధాలు ప్రయోగించడంలేదని ఆయన వెల్లడించారు.

యానాం ప్రజాసీకం నిర్భయంగా నిలబడాలని, యానాం లీసీకరణకై ఆంధ్ర ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లీసీకరణకోసం యానాం ప్రజలు ఆందోళన చేయవలసి వుంటుందని చెప్పారు. లీసీకరణ జరిగినతాడే యానాం ప్రజాసీకం తామే కొత్తగా సంపాదించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోగలరన్నారు.

భూములున్నవారిని బంజర్ల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు

భూములు లేనివారికే యివ్వాలని ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం

కర్నూలు, జూన్ 24

ప్రస్తుతం సొంత భూములున్నవారి స్వాధీనంలో బంజర్లు ఉంటే, అట్టి భూములనుంచి వారిని తొలగించి భూములు లేని పేదలకు పంచి పెట్టాలని ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

భూమిలేని పేదల

పన్నులనుంచి చేనేత కార్మికుల మినహాయింపు

అసెంబ్లీ తీర్మానాన్ని అమలు పర్చాలని పార్లమెంటు, శాసనసభ్యుల ప్రకటన

హైద్రాబాద్, జూన్ 23

గత శాసనసభ చేనేత కార్మికులను పన్నులనుంచి మినహాయిస్తూ ఆమోదించిన తీర్మానాన్ని తక్షణం అమలు పర్చాలని, హైద్రాబాదులోని పార్లమెంటు, శాసనసభ్యులు 30 మంది నేడు సంయుక్తంగా ఒక పత్రికా ప్రకటన చేశారు.

"ప్రభుత్వం చేనేత కార్మికుల నుంచి నిస్పృహంగా ఆదాయపు పృష్ఠి పన్ను, మునిసిపలు పన్నులను వసూలు చేస్తున్న విషయం తెలిసి చాల విచారిస్తున్నాం" అని పార్లమెంటు సభ్యులు శ్రీ బద్దం ఎల్లారెడ్డి, రాజబహద్దూర్ గౌడు, శాసన సభ్యులు శ్రీ స్వామిశేషభట్ల రామనాథం, హైదరాబాదు అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే, పెండెం వాసుదేవరావు, వివర్ రావు, పొవార్, నర్సయ్య, మానిక్ రావు చిలివేరి, సిద్దుల బాలరాజయ్య గారలు నేడొక పత్రికా ప్రకటన చేశారు.

"చేనేత కార్మికులను అన్ని మునిసిపలు పన్నులనుంచి మినహాయిస్తూ గత మార్చి 17 వ తేదీన హైద్రాబాదు అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించింది

అసెంబ్లీతీర్మానాన్ని అమలుపరచుటలో ప్రభుత్వం మన్నదిన్న పాములాగ ప్రవర్తిస్తుంటే, చేనేత కార్మికులు వ్యక్తిగతంగా, తమ తమ సంఘాల ద్వారా, బాధ్యతగల తమ నాయకులద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా తమ నిర్లక్ష్యతను చూపిస్తూ వచ్చారు. ప్రజాస్వామిక పద్ధతులలో ఎన్నికయిన అసెంబ్లీయొక్క ఏకగ్రీవ నిర్ణయాన్ని సయితం ప్రభుత్వం ఎలా ధిక్కరిస్తున్నదో దీనినుంచి బోధపడుతుంది."

తమ ప్రకటనను ముగిస్తూ : వెంటనే ప్రభుత్వం, యీవిషయాన్ను ఆపాలనీ, లోగడ వసూలుజేసిన పన్నులనువాపసు ఇవ్వాలనీ ప్రభుత్వాన్ని అన్ని మునిసిపాలిటీలను, స్థానికసంస్థలను కోరారు.

చేనేత కార్మికుల కందరికీ విజ్ఞప్తి జేస్తూ సంతకాలుసేకరించి స్థానికస్వపరిపాలన సంస్థల అధ్యక్షులకు మహజర్లు పంపాలనికూడ అందులో కోర్కొన్నారు.

విశాలాంధ్ర ఏర్పడాలని హైద్రాబాద్ పి.ఎస్.పి. అధికార నిర్ణయం

వ్యతిరేకించేసభ్యులను వేరువేరు మెమొరాండాల సమర్పణకు అవకాశం

హైద్రాబాదు, జూన్ 24

హైద్రాబాదు ప్రజాసోషలిస్టుపార్టీ కార్యకర్తల, శ్రీ మాధవరెడ్డి (యం.పి) గారి అధ్యక్షతన గతరెండు రోజులు సమావేశమయింది.

ఈ సమావేశంలో విశాలాంధ్ర నిర్మాణాన్ని కోరుతూ లోగడ కర్నూలులో జేసిన నిర్ణయాన్ని ధృవపరచేందుకు 30 రోజులలోగా తెలంగాణా ప్రతినిధులతోకూడిన కన్వెన్షను నొకదానిని ఏర్పాటుజేయాలని తీర్మానించింది.

కన్వెన్షను జరిగేలోగా కర్నూలు నిర్ణయమే అధికారయతమైనదనీ, ఫజులాలీ కమిషనుకు అధికార రీత్యా అందజేసే మెమొరాండంలో కర్నూలు నిర్ణయానికి అనుకూలంగా వుండాలని తీర్మానించింది.

కర్నూలు నిర్ణయాన్ని వ్యతిరేకించే సభ్యులు తమ తమ వ్యక్తిగత అభిప్రాయాలను వెలిబుచ్చుతూ కమీషనుకు నేరుగా మెమొరాండాలు అందజేయవచ్చునని కూడ ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

అచరణలో పెట్టని వాగ్దానాల బండారం

తావాసుల వసూళ్లకు ఇంకా నిర్బంధం కొనసాగుతూనే వుంది

జనగామ, జూన్ 23

వరంగలుజిల్లా జనగామ తాలూకా బొంతగట్టు జాగీరులో బంచరాయి సేవ్యంచేస్తున్న కాయిత రామయ్య అనే రైతు పశువులను ఈనెల 20 వ తేదీన తావాసులు చెల్లించలేదని చెప్పి వేలంపాటకు జనగామకు తోలుకెళ్లారు.

ఉన్న చెంబు, తప్పేలా అమ్మి తావాసులు చెల్లించేవరకు ఈ పశువులకు మేత, నీళ్ళు లేకుండా 3 రోజుల వరకు ఆట్టపెట్టారట. ఇలాగే అనేక గ్రామాల్లో తావాసుల వసూళ్ళకు నిర్బంధం కొనసాగుతూనే వుందని వార్తలు వస్తున్నాయి.

కేశవాపురం పటేలు, బంచరాయి సేద్యంచేస్తున్న రైతులనుంచి బండలెత్తిన 160/- లు పెనాల్టి వసూలుజేశాడు. యీసంవత్సరం సేద్యానికి నాగలికిరు 2/- లు యివ్వాలని ఇప్పటినుంచే ప్రారంభించాడు.

ఈ నెల 12 వ తేదీన 800 మంది రైతులు, కూలీలు జనగామ తాలూకా తాసిల్దారువద్దకువచ్చి తావాసుల (పెనాల్టీ మాఫీ కొరకు డిమాండు చేయటం, తక్షణం ఆ పేరుకు ఆర్డర్లు పంపుతానని వాగ్దానం చేసిన విషయం పాఠకులకు విదితమే.

ఇదే విధంగా 500 మంది పరకాల తాలూకా రైతు కూలీలు, ఈనెల 4 వ తేదీన, 11 వ తేదీన జిల్లా రైతునాయకులు వరంగల్ కలెక్టరువద్దకు రాయబారం పోవటం, కలెక్టరు స్టే ఆర్డరుకు హామీ ఇవ్వటం, 15 తేదీన డిప్యూటీ రెవిన్యూమంత్రిగారి వాగ్దానాల వివరాలు విశాలాంధ్రపాఠకులకు విదితమే.

సవరణ

గుంటూరుజిల్లా సంతెనూతలపాడు హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ నూతులుగుంట కోటయ్యగారిపేర గ్రామస్థులు తెచ్చిన అభియోగాలను పురస్కరించుకొని, జిల్లాబోర్డు అధికారులు వారిని అసిస్టెంటుగా బదిలీ చేసినట్లు 8-10-53 విశాలాంధ్రలో వార్త ప్రకటించబడింది.

విచారించగా యీ వార్త యదార్థం కాదని తెలిసింది. ఈ పొరపాటుకు చింతిస్తున్నాం. —సంపాదకవర్గం.

బందరు మున్సిపల్ కార్మికులకు యింటిఅద్దె

నిలిపివేసినందుకు తీవ్ర అసమ్మతి

బందరు, జూన్ 23

బందరు మునిసిపల్ వర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశం నేడు శ్రీ యం. శ్రీహరిరావుగారి అధ్యక్షతన జరుపబడింది. సభకు సుమారు 200 మంది కార్మికులు స్త్రీలతోసహా హాజరయినారు. రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ నాగయ్యగారు రాష్ట్ర సంఘ కార్యకలాపాలను వివరించి కార్మికులు ఐక్యంగా వుండాలనీ, సంఘాన్ని బలిష్టం చేసుకోవాలనీ అన్నారు. స్థానిక సంఘ అగ్రనాయకులు శ్రీ యన్. శేషరామయ్యగారు మాట్లాడుతూ, గతరెండు నెలలనుండి కార్మికులకు యిస్తూవున్న యింటిఅద్దె రు 3/- ఆపివేయుట అన్యాయమనీ, యింటి అద్దె రాబట్టుకొనేందుకు కార్మికులంతా పూనుకోవాలని ఉద్బోధించారు. శిరంశెట్టి సుబ్బారావు, శిరంశెట్టి పెద్దరామయ్య, శేషమ్మగారు స్థానిక కార్మికుల కష్టాలను గురించి మాట్లాడారు.

అధ్యక్షులు యం. శ్రీహరిరావుగారు మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వం, కార్మికులు అనేక త్యాగాలు చేసి సాధించుకొన్న చట్టాలను, కోర్కెలను అమలుపర్చుటలేదనీ, మూడు రూపాయిలు యిండ్లఅద్దె యివ్వాలనీ, జి. ఓ వున్నా ఇంట్లఅద్దె రెండు నెలల నుండి యివ్వకపోవుట శోచనీయమనీ, బడ్జెట్టులో బట్టలనిమిత్తం 9 కోటి రూపాయిలు కేటాయించి చాలా కాలం అయినప్పటికి స్త్రీలకు మాత్రం బట్టలుయిచ్చి పురుషులకు యివ్వకపోవుట కార్మికులపట్ల మునిసిపల్ కౌన్సిలు అవలంబిస్తున్న వైఖరికి నిదర్శనమనీ విమర్శించారు. కార్మికులంతా యింటిఅద్దె సాధనకు పూనుకోవాలని వుద్బోధించారు.

ఇంటి అద్దె విషయంలో, బట్టల విషయంలో మునిసిపల్ అధికారులతో సంప్రతింపులు సాగించేందుకు ఒక కమిటీని నియమిస్తూ సమావేశంవారు తీర్మానించారు.

గరివిడి మాంగనీస్ గనులను మూసివేయుటకు యత్నం

ప్రభుత్వ ఉద్యోగులముందు జరిగిన ఒడంబడికకు విరుద్ధంగా యజమానుల చర్యలు

విజయనగరం, జూన్ 24

గరివిడి మాంగనీస్‌గని కార్మికులకు యజమానులకు మధ్య ప్రభుత్వ లేబర్ శాఖా ఉద్యోగుల యెదుట జరిగిన ఒడంబడిక నుల్లఘించుతూ గనులనుమూసివేయుటకు ఎజమానులు ప్రయత్నిస్తున్నారు.

ఇటీవలజరిగిన ఈ ఒడంబడికలోని ఒక షరతు ప్రకారం కార్మికులకు జీతాలు బట్వాడా చేయబడ్డాయి. కాని పోటీ కార్మిక సంఘానికై బలవంతంగా వసూలుచేసిన సభ్యత్వ రుసుముగాని, పనిముట్లకై తీసుకున్న రుసుముగాని బట్వాడా చేయలేదు. పైపెచ్చు ఈ సారి పనిముట్లకై ప్రతీ మేస్త్రీవద్ద రు 2/- చొప్పున కోతకోశారు. ఇది ఒడంబడికకు పూర్తిగా విరుద్ధం.

పోటీ సంఘానికి చెందిన శ్రీ పెమ్మరాజు వెంకట్రావుకు కార్మిక సంఘం అధ్యక్షునిగా వరించి, శ్రీ వల్లభరావుగారిని ఆ స్థానంనుండి తొలగింపజేయాలని యాజమానులు కార్మికులపై వత్తిడి తెస్తున్నారు. ఆ విధంగా చేస్తేనేగాని గనులలో పనికొనసాగించమని బెదరించుతున్నారు.

ఇంతవరకు త్రివ్విన రాయిని కడిగి నెంబర్లు కట్టించవలసిందనీ, యికపైన రాయి త్రివ్వించబడ్డదనీ కంట్రాక్టర్లకు, ఫోర్‌మన్లకు మేనేజిమెంటు ఉత్తరువు లీయడం జరిగింది. లేకపోతే కంపెనీకి చెందిన వారిని డిస్మిస్ చేస్తామని తెలియజేశారు. ఒడంబడిక సందర్భంలో జరిగిన చర్చలలో గనులు మూసివేయమని, కంట్రాక్టర్లను తొలగించి వేస్తామని యజమానులు ప్రకటించారు. కాని అందుకు విరుద్ధంగా నేడు ప్రవర్తించుతున్నారు.

కార్మికులు సాధించుకొన్న విజయాన్ని నమ్ముచేయాలని, కార్మిక సంఘాన్ని ఏవిధంగానైనాసరే నాశనం చేయాలని యజమానులు ఈ విధంగా కుట్రపన్నుతున్నారు.

కార్యదర్శి ప్రకటన

గరివిడి మాంగనీసు గని కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ వి. ఆర్. అన్నపూర్ణేశ్వరంపుగారు యజమానులపై ఖండితప్రచారం గావించుచూ, వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం కల్గించుకొని ఒడంబడిక షరతులను అమలుజరపించాలనీ, న్యాయమైనజీతాలుండి నియోగులు కావుండా రక్షణ చర్యలు తీసుకోవాలనీ కోరారు.

పార్టీల ప్రమేయం లేకుండా కార్మికులు సంఘటితపడాలి

చిత్రగుంట రైల్వేషెడ్, మెకానికల్ మహాసభలో శ్రీ కె.ఎల్. నరసింహంగారి ఉద్బోధ

చిత్రగుంట, జూన్ 24

పార్టీల ప్రమేయం లేకుండా కార్మికులు సంఘటితపడాలని ఆకస్మిక జరిగిన చిత్రగుంట రైల్వేషెడ్, మెకానికల్ కార్మికుల మహాసభలో ప్రసంగిస్తూ పార్లమెంటు సభ్యులు శ్రీ కె. యల్. నరసింహంగారు ఉద్బోధించారు.

సదరన్ రైల్వే షెడ్, మెకానికల్ కార్మిక మహాసభ ఈ నెల 19, 20 తేదీలలో చిత్రగుంట రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యాన జరుపబడింది. సభకు వివిధ ప్రాంతాల నుండి దాదాపు 150 మంది ప్రతినిధులు వచ్చారు.

ఆహ్వాన సంఘం వారి అందజేత ప్రకారం మహాసభకు దాదాపు అన్ని ప్రాంతాల నుండి 300 మంది ప్రతినిధులు రావలసి వున్నది. కానీ కొందరి నమ్మకద్రోహం, నీచ ప్రచారం ఆటంకాలవల్ల అంతమంది కార్మికులు రాలేకపోయారు.

ఆహ్వాన సంఘంవారు ప్రకటించిన కార్యక్రమం ప్రకారం 19 తేదీ మధ్యాహ్నం 11 గంటలకు లోకో షెడ్డునుండి కార్మికులతో బ్రహ్మాండమైన ఒక ఊరేగింపు బయలుదేరి, "అధికారుల దౌర్జన్యం నశించాలి" "వ్యక్తిత పర్జిల్లాలి" అను నినాదాలతో ఆఫీసుకు చేరింది. అచ్చట శ్రీ సి. జె. కన్నయ్య (పెరంబూర్) గారిచే పతాక ప్రతిష్ఠాపన జరుపబడింది. పతాక ప్రతిష్ఠాపన సందర్భంలో అసోసియేషన్ వర్కింగ్ జనరల్ సెక్రటరీ, శ్రీ సి. చెంగల్వరాయన్, శ్రీ సి. జె. కన్నయ్య (పెరంబూర్), ఓ.పెన్‌లైను బ్రాంచి సెక్రటరీ శ్రీ ఆర్. జి. శేషగోపన్‌గార్లు యింకా తదితరులు ఎర్రజండా ప్రాముఖ్యత, ఐక్యఉద్యమ నిర్మాణావశ్యకతలను గురించి ప్రసంగించారు.

ప్రతినిధుల సమావేశం

ప్రతినిధుల సమావేశం సంతోషకరంగా జరుపబడుతున్నాను. పార్టీ ప్రమేయంలేకుండా మీరందరూ ఏకం కావాలి. మీరు ఎన్ని బహిరంగసభలు, తీర్మానాలు చేసినా ఐక్య ఉద్యమ నిర్మాణం జరిగినప్పుడే మీ కోర్కెలు నెరవేర్చుకోగలరు" అంటూ తమ ప్రసంగాన్ని ముగించారు.

ఈ రెండు రోజులు జరిగిన బహిరంగ సభలకు దాదాపు 10,000 మంది హాజరయ్యారు. జాతీరాత్రి బోగోలు (చిత్రగుంట) యువజన నాట్యమండలి వారిచే "గుమస్తా" అను నాటకం ప్రదర్శించబడింది.

సందేశాలు

మహాసభ జయప్రదం కావాలని కోరుతూ అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు (బొంబాయి) అధ్యక్షులు, యు. పి.టి.డబ్ల్యు యూనియన్ తరపున శ్రీ సి. జె. సుందరం, సదరన్ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ యం. వీరాస్వామి నాయుడు, చిత్రగుంట బ్రాంచి అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ నాగన్న రెడ్డి గార్లు సందేశాలు పంపించారు.

మహాసభకు ముంగమూరు, గూరవరం యింకా తదితర గ్రామాల ప్రజలు ధన ధాన్యాది వస్తువులేగా తమకు కలిగిన దానిలో సహాయం చేశారు. రైతుసంఘ కార్యకర్తలు తమ సహాయాన్ని సభకు అందజేశారు.

బహిరంగసభ

సమావేశానంతరం 19 వ తేదీ సాయంకాలం 5-30 గంటలకు శ్రీ సి. చెంగల్వరాయన్‌గారి అధ్యక్షతన రైల్వే గ్రౌండ్స్‌లో బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. సభలో శ్రీయుతులు కుప్పు రామయ్య (గూడూరు బ్రాంచి అసోసియేషన్ కోశాధికారి), ఆర్. వరదరాజులు (చిత్రగుంట బ్రాంచి అసోసియేషన్ సహాయ కార్యదర్శి), భక్తవత్సలం(అర్కోణం బ్రాంచి సెక్రటరీ), ఆర్. జి. శేషగోపన్ (ఓ.పెన్‌లైను బ్రాంచి సెక్రటరీ)గార్లు, కార్మిక నాయకులని చెప్పబడేవారి కుట్రలను బట్టబయలుజేశారు. వీరికి యేనాటికైనా కార్మికులచే ఘోరపరాభవం తప్పదని హెచ్చరించారు. కార్మికుల కష్టాలు పోగొట్టుకొనడానికి తరణోపాయం సూచించారు. ఐక్య ఉద్యమ నిర్మాణావశ్యకతను గురించి వివరించారు.

తదుపరి రాత్రి 8-30 గంటలకు రామాపురం యువజన నాట్యమండలి వారిచే "పోతుగడ్డ" అను నాటకం ప్రదర్శించబడింది.

రెండవరోజు సా॥ 5-30 గంటలకు శ్రీ సి. చెంగల్వ రాయన్‌గారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో చిత్రగుంట అసోసియేషన్ బ్రాంచి కార్యదర్శి శ్రీ మునుస్వామి, సహాయ కార్యదర్శి శ్రీ ఆర్. వరదరాజులు, కార్మిక నాయకులు శ్రీ వై. సుందరమూర్తిగార్లు యింకా తదితరులు ప్రసంగించారు.

పిమ్మట ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు అయిన శ్రీ కె. యల్. నరసింహంగారు జయ జయ ధ్వానాలమధ్య ప్రసంగిస్తూ ఇలా అన్నారు :

"నేను ఈ మహాసభలో పాల్గొంటున్నానని తెలిసి కొందరు నాపై అనుమానపడ్డారు. అట్టి అనుమానాలకు ఆస్కారమివ్వదగని మీకుమనవిచేస్తున్నా. నేను పార్లమెంటు సభ్యుడు కావడం వల్ల, రైల్వే కార్మికులతో నాకున్న కొద్ది పరిచయం వల్ల, అందరితోపాటు నన్ను ఈ సభకు ఆహ్వానించారు. అందుకు మీకు, మీ కమిటీకి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఈ మహాసభకు కమ్యూనిస్టు పార్టీకి యెట్టి సంబంధం లేదని ఘంటాపథంగా చెప్పుతున్నాను. అంటే మాకు (కమ్యూనిస్టులకు) రైల్వే కార్మికుల కష్టసుఖాలతో పని లేదని అపార్థం మాత్రము చేయవద్దు. కాని కార్మిక నాయకుడని చెప్పుకుంటూ పోలీసుల యేజంటుగా తయారై పోలీసులకు రిపోర్టుయిచ్చి ఈమహాసభను భగ్నంచేయడానికి ప్రయత్నించిన టి. యల్. నరసింహారావుగారికేగాని, ఆయన పంపిన పోలీసులకుగాని, కార్మిక శత్రుని భగ్నపరచడం సుస్వాగతమని సవాలు చేస్తున్నా. (సభలో 'సిగ్గు సిగ్గు!! సిగ్గు!!!' అనిన నినాదాలు)

కార్మికులందరునూ ఇచ్చట సమావేశమై తమకష్టాలనుగురించిచర్చించి తీసిన తీర్మానాలను అటు పార్లమెంటుకు, ప్రభుత్వానికి, ప్రజలకు తెలియపరచి వాటిని అమలు పరచడానికి జాతీయ సాంఘిక సంతతికు పార్లమెంటు సభ్యుడుగా కృషి చేస్తానని వాగ్దానం చేస్తున్నా. పార్లమెంటు సభ్యుడుగా నాకు ఆ బాధ్యతఉన్నది. అందువల్లనే నేను మీ మహాసభకు వచ్చాను. మీరుతీసిన తీర్మానము లన్నింటినీ హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. పార్టీ ప్రమేయంలేకుండా మీరందరూ ఏకం కావాలి. మీరు ఎన్ని బహిరంగసభలు, తీర్మానాలు చేసినా ఐక్య ఉద్యమ నిర్మాణం జరిగినప్పుడే మీ కోర్కెలు నెరవేర్చుకోగలరు" అంటూ తమ ప్రసంగాన్ని ముగించారు.

ఈ రెండు రోజులు జరిగిన బహిరంగ సభలకు దాదాపు 10,000 మంది హాజరయ్యారు. జాతీరాత్రి బోగోలు (చిత్రగుంట) యువజన నాట్యమండలి వారిచే "గుమస్తా" అను నాటకం ప్రదర్శించబడింది.

సందేశాలు

మహాసభ జయప్రదం కావాలని కోరుతూ అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు (బొంబాయి) అధ్యక్షులు, యు. పి.టి.డబ్ల్యు యూనియన్ తరపున శ్రీ సి. జె. సుందరం, సదరన్ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ యం. వీరాస్వామి నాయుడు, చిత్రగుంట బ్రాంచి అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ నాగన్న రెడ్డి గార్లు సందేశాలు పంపించారు.

మహాసభకు ముంగమూరు, గూరవరం యింకా తదితర గ్రామాల ప్రజలు ధన ధాన్యాది వస్తువులేగా తమకు కలిగిన దానిలో సహాయం చేశారు. రైతుసంఘ కార్యకర్తలు తమ సహాయాన్ని సభకు అందజేశారు.

రేడియో

జూన్ 27 ఆదివారం

విజయవాడ : (351.1 మీటర్లలో) ఉదయము :
6-55 స్వాగతము;
7-0 (తె. వా);
7-15 సుప్రభాతము తరువాత;
8-0 (ఆం. వా);
1-0 భక్తిగీతము;
1-30 గీతమంజరి;
1-40 (హిం. వా);
1-50 (తె. వా);
4-0 బొమ్మలాట;
5-30 వేణువు;
6-0 గీతాంజలి :
బి. రవీంద్రనాథ్;
6-15 ప్రాంతీయవార్తలు
6-25 స్థానిక ప్రకటనలు;
6-30 గ్రామసీమ;
7-0 (తె. వా);
7-15 గ్రామసీమ;
7-30 లయచిత్రం;
8-0 కలియుగిన్;
9-0 (ఆం. వా);
9-15 రసమయి- కిన్నెర సాని, గోష్ఠి- విశ్వనాథ సత్యనారాయణ, పి. సీతారామారావు;
9-30 సమాప్తి.

మద్రాస్ (బి) : (270.3 మీటర్లలో) ఉదయము:
6-55 స్వాగతము;
7-0 (తె. వా);
7-15 ఉదయసంగీతం;
8-30 పంచరత్న కృతి;
1-0 వాద్యగోష్ఠి;
1-30 (ఆం. వా);
1-40 గీతమంజరి;
1-50 (తె. వా);
2-0 వేణువు;
3-0 వాద్యసమ్మేళనం;
4-0 గీతమాలిక;
6-15 ప్రాంతీయవార్తలు
6-25 ఊరడివే ఓనశిని;
6-30 గ్రామసీమ;
7-0 (తె. వా);
7-15 గ్రామసీమ;
7-30 సంధ్యాగానం;
7-45 శ్రోతల పరమయం;
9-15 రసమయి;
9-45 కృతులు;
10-30 సమాప్తి.

హైద్రాబాద్: (411.0 మీటర్లలో) ఉదయము:
6-55 సుప్రభాత్;
7-0 (తె. వా);
7-15 ఉదయగానం;
8-0 (ఆం. వా);
8-15 (హిం. వా);
8-30 వి. వి. పతంకర్;
9-0 ఆవాలుచప్పే;
9-45 బాలవినోదం;
12-30 రంగ రంగ్;
12-50 (ఉ. వా);
1-0 వి. వి. పతంకర్;
1-30 తలపు సాటలు;
1-50 (తె. వా);
5-30 తబ్లా;
5-45 తుమ్రీ, దాద్రా;
6-0 మ. కార్యక్రమం;
6-40 స్థానిక ప్రకటనలు;
6-45 గ్రామసీమ;
7-0 (తె. వా);
7-15 గ్రామసీమ;
7-45 (క. వా);
9-0 (ఆం. వా);
9-15 (ఉ. వా);
9-45 వి. వి. పతంకర్;
10-30 సమాప్తి.

తుంగభద్ర ఇండస్ట్రీస్ మేనేజిమెంట్ వాగ్దానభంగం

కంపెనీ మూసివేసినకాలానికి జీతాలు ఇవ్వించాలని కార్మికసంఘం మెమొరాండం

కర్నూలు, జూన్ 22

కర్నూలులోని తుంగభద్ర ఇండస్ట్రీస్ కంపెనీని ఇటీవల మేనేజిమెంటు అకారణంగా మూసివేసింది. కార్మికులు ఆందోళన చేసినమీదట మరల మిల్లు తెరవబడింది. ఈ వివాదంలో కార్మిక శాఖోద్యోగులు తీర్పుచెబుతూ కంపెనీమూసివేసిన రోజులకు సగం జీతం యివ్వాలని నిర్ణయించారు. కాని జీతాలను యింతవరకు మేనేజిమెంటు యివ్వలేదు.

ఆ జీతాలను వెంటనే యిప్పించాలనీ ఫ్యాక్టరీ చట్టం అమలు జరిపించాలనీ కోరుతూ కార్మిక సంఘం ఇటీవల ఆంధ్ర ప్రభుత్వానికి ఒకమెమొరాండం సమర్పించింది. అందులో ఈ విధంగా ఉంది.

ఇక్కడ కార్మికులు సంవత్సరాల తరబడి పనిచేస్తున్నప్పటికీ పని భద్రత లేదు. కనీసం మాసానికి 26 దినాలైనా పనిదొరుకుతుందన్న నమ్మకం శూన్యం. సెలవులు మొదలైన కార్మిక హక్కులు నామమాత్రంగా గూడ లేవు. వైద్య సౌకర్యం అసలే లేదు. ఉన్న ఒక ఆసుపత్రిలోకూడ మందుల్లేవు. మందులున్నా శ్రద్ధగా చికిత్సచేయగల డాక్టరు లేడు. కార్మికులంటే వారికి అసహ్యం. వారి రోగాలంటే తాత్సారం, రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటారు. ఉదాహరణకు ఒక కార్మికునికి ప్రమాదం జరిగి ఒక చేతికి గాయం తగిలితే మరోచేతికి కట్టుకట్టడం కూడ జరిగింది. తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. కాని యింతవరకు ప్రమాదాల నిరోధానికి యేలాంటి యేర్పాట్లు చేయలేదు.

ఈ ఫ్యాక్టరీలో పేరుకు ఒకకార్మిక సంక్షేమాధికారి ఉన్నాడు. ఈయన రాజ్యంలో జరుగని అన్యాయంలేదు, అత్యాచారంలేదు, అక్రమం లేదు. కార్మిక క్షేమాలను చూడవలసిన ఉద్యోగి-యీ ఫ్యాక్టరీ పరిపాలనా శాఖల్లో ఉన్నతపదవులను కలిగి, కార్మికులను రకరకాలుగా బాధిస్తున్నాడు. ఈయనను తక్షణం తొలగించాలని ఫ్యాక్టరీ కార్మికులందరూ కోరుతున్నారు.

రనీస కోర్కెలు

మే 15 వ తేదీన యీ సంఘం మేనేజిమెంటుకు ఈ క్రింద కనుపరచిన యెనిమిది కోర్కెలను ఒక లేఖద్వారా కోరింది. తుంగభద్ర ఇండస్ట్రీసు లేబరు యూనియన్ను (రకగ్నైజు) గుర్తించాలి. త్వరలో వర్క్సుకమిటీని ఏర్పరచాలి. సందుగులకు సెలవుతోసహా నేత జాలివ్వాలి. విశ్రాంతి నుండిరం, క్యాంటీన్ ఏర్పాటుచేయాలి. నెలకు కనీసం పదిరోజులు పని కల్పించాలి.

ఇంజర్లకు బసులు ఇంటి అద్దె ఇవ్వాలి; 6 నెలలకు పైబడిన సర్వీసు గలవారందరిని పర్మనెంటు చేయాలి; పని దినములో, నియమిత కాలమునకు మైండే పనిచేసే వారందరికీ రిట్రెంపు తీసుకోవాలి.

ఈ లేఖకు యింతవరకు ఒక్క జవాబుకూడ మేనేజిమెంటు యివ్వలేదు. ఈ న్యాయమైన కోర్కెలు చట్టసమ్మతమైనవని అందరికీ తెలుసు.

పైకోర్కెల కోసం, కార్మికులలో అలజడి యెక్కువయింది. వారి ఆందోళనశక్తి జాగాటికీ పెరుగుతున్నది. యీ వృద్ధి పొందుతున్న కార్మిక ఉద్యమాన్ని అణచివేయడానికి మే 31 వ తేదీన మేనేజిమెంటు, అమాంతంగా నోటీసుకూడ లేకుండా ఫ్యాక్టరీని మూసివేసింది. యీ అక్రమ మూసివేతను ప్రతిఘటిస్తూ జూన్ 5 వ తేదీన కార్మికులు, పెద్ద యెత్తున ప్రదర్శనలు, ఊరేగింపు, బహిరంగసభ జరిపారు. ప్రభుత్వానికి, కార్మిక శాఖాధికారులకు తంతులద్వారా యీ అన్యాయాన్ని తెలియజేశారు.

కార్మిక శాఖోద్యోగి తీర్పు

ఈ తగాదాను విచారించడానికి అనంతపురం లేబరు ఆఫీసరుగారు జూన్ 7వ తేదీన కర్నూలుకు వచ్చి, విచారణ జరిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ఫ్యాక్టరీని తక్షణం తెరవాలనీ, ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ ఎమెండ్‌మెంటు ఆక్టు - 58 సెక్షను ప్రకారం మూసివేసిన ఆరు రోజులకు అనగా మే 31 మొదలు జూన్ 5 తేదీ వరకు సగం జీతాలు, జులై 19 వ తేదీలోగా యివ్వాలనీ తీర్పు యిచ్చారు.

జూన్ 7 వ తేదీన ఫ్యాక్టరీని తెరిచారు. కాని యీనాటివరకు లేబరు ఆఫీసరుగారి ఉత్తర్వు ప్రకారం కార్మికులకు రావలసిన జీతాలు బట్వాడా చేయలేదు. పైపెచ్చు యీ ఉత్తర్వును ఉల్లంఘించి, తప్పడుబెల్లెన్ని తయారుచేసి, కార్మికుల్ని మోసం చేయడానికి మేనేజిమెంటు కుట్రలు పన్నుతున్నది.

కావున, మంత్రివర్గంవారు ఈ దిగువ కోర్కెలను అంగీకరించాలని కోరుతున్నాం.

(1) ఈ ఫ్యాక్టరీలో కార్మిక శాసనాలు అమలుపరచి, వాటి ఉల్లంఘనకు తగురీతిని శిక్షించాలి. (2) మే 31 నుండి జూన్ 5 వరకు ఫ్యాక్టరీని మూసివేసిన 6 దినాలకుగాను కార్మికులకు మేనేజిమెంటు న్యాయంగా ఇవ్వవలసిన సగం జీతాలను చట్టరీత్యా పన్నురూపంగా వసూలుచేసి కార్మికులకు పంచిపెట్టాలి. (3) ఈ న్యాయమైన కోర్కెలను సాధించడానికి, ఈ కార్మిక సంఘం పెట్టుకున్న రు 100 భృత్యను మేనేజిమెంటునుండి వసూలుచేసి ఈ సంఘానికి యిప్పించాలి. (4) ఇంకా ఇతర అవసరమైన న్యాయాన్ని కార్మికులకు కలిగించాలి.

దక్షిణాఫ్రికాలోని భారత హైకమిషనర్ కార్యాలయాన్ని మూసివేయడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది.

భవన సమూనాల నిపుణుని నియామకం

కర్నూలు, జూన్ 24

కర్నూలు ముఖ్య నగరంలో నిర్మింపబడనున్న అసెంబ్లీహాళ్ళు, అతిథిగృహాలు మొదలగు భవనాల సమూనాలు తయారు చేయడానికి ఒక నిపుణిని నియమించేందుకు ఆంధ్ర ప్రభుత్వం తలపెట్టింది. ఈ సందర్భంలో పబ్లిక్ వర్క్సు శాఖవారు వివరాలతోకూడిన ఒక అంచనాలపట్టికను తయారుచేసి ప్రభుత్వ ఆమోదంకొరకు పంపించారు.

ప్రస్తుతం నిర్మించబడుతున్న సెక్రటేరియట్ భవనాలపై మొదటిఅంతస్తు నిర్మించడానికి కూడా ఆంధ్ర ప్రభుత్వం పుద్దేశించింది.

కృష్ణాజిల్లా ద్వితీయ శాంతి మహాసభ

జులై 4 వ తేదీ బందరులో

బందరు జూన్ 24

కృష్ణాజిల్లా శాంతిమహాసభ ఈ నెల 27 వ తేదీన జరుగబోవు సిరది జులై 4 వ తేదీకి వాయిదా వేయబడింది. మహాసభకు ఆహ్వానించిన ప్రముఖులు 27 వ తేదీకి రాలేకపోతున్నామని తెలియజేసినందున, యీ మార్పు చేయబడింది.

జులై 4 వ తేదీ జిల్లా శాంతి మహాసభ ప్రతినిధుల సమావేశం టౌన్ హాలులో వుదయం 11 గంటలకు ప్రారంభమౌతుంది. ఈ మహాసభకు డాక్టర్ అటల్, శ్రీ జేవులపల్లి కృష్ణశాస్త్రి, ప్రముఖ ఏకపాత్రాభినయ నటుడు చంద్రశేఖరం, టి. లక్ష్మీనారాయణరెడ్డి యం. యల్. ఏ. గార్లు ఆహ్వానించబడ్డారు.

4,5 తేదీలలో వివిధ దేశాల ప్రజల జీవితాన్ని చిత్రించే చిత్రకళా ప్రదర్శనం కూడా ఏర్పాటుచేయుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. కాన సభలో అన్ని వర్గాలకు సంబంధించిన ప్రముఖులు, వ్యక్తులు పాల్గొని, జయప్రదం చేయాలని ఆహ్వానసంఘం కార్యదర్శులు శ్రీ కోకా నారాయణస్వామి (అడ్వకేటు) శ్రీ కుంచేటి సుబ్బారావుగార్లు తెలియపుతున్నారు.

ఢిల్లీకి 46 మైళ్ళ దూరం [illegible] నదిలో పడవ మునిగడంవలన 19 మంది చనిపోయారు.

సభలు-సమావేశాలు

కడపజిల్లా కమలాపురం తాలూకా తృతీయ

సింహళంలో అమెరికన్ రేడియో!

సింహళ మంత్రివర్గ అంగీకారం

కొలంబో, జూన్ 24

మూడు లక్షలు ఖర్చుపెట్టి సింహళంలో ఒక రేడియో స్టేషన్ను నిర్మిస్తామని అన్న అమెరికా కోర్కెను ఈ వేళ సమావేశమైన సింహళ మంత్రివర్గం ఆమోదించింది.

ఇందుకు బదులుగా, ఆ రేడియోలో అమెరికా ప్రచారాన్ని జరగనిచ్చేందుకు కూడా సింహళ మంత్రివర్గం అంగీకరించింది.

బజారు ధరలు

విజయవాడ, జూన్ 25

(మధ్యాహ్నం X.1.0)

బంగారం ధరలు

	రు.	అ.	పై
మేలిమి : తోలా	85	12	0
మాసా	85	0	0
నవరాసు	58	4	0
వెండి : 100 తులములకు	156	0	0
1 తులము	1	10	0

ధాన్యం ధరలు

24 నెంబరు	22	0	0
వంకసన్నాలు	19	0	0
12 నెంబరు	18	8	0
అక్కుళ్ళు	18	8	0
తమలపు	18	0	0
కోజాబాబి	18	0	0

బియ్యం ధరలు

24 నెంబరు	54	0	0
వంకసన్నాలు	46	0	0
12 నెంబరు	45	0	0
అక్కుళ్ళు	44	8	0
తమలపు	43	8	0
కోజాబాబి	43	8	0

అపరాల ధరలు

మినుములు 240 తూ	41	0	0
కందులు	21	0	0
వల్లపెసలు (మూగాని)	28/-	31	0
పచ్చపెసలు 280 తూ	29	0	0
పచ్చపెసలు (పొట్టని)	29	8	0
శెనగలు శేవాళి	33	0	0
ధనియాలు 90 తూనులు	26	0	0
ఉలవలు	26/-	28	0
ఆముదాలు	80	0	0
పంచదార (ఉయ్యూరు)	84	8	0
బెల్లం మహుంగు	6	0	0
మిర్చి ,, శేవాళి	22	0	0
కొబ్బరికాయ 1000 అమలాపురం	146	0	0
,, ముక్తేశ్వరం	156	0	0
,, పొలకొల్లాని	142	0	0
కొబ్బరినూనె డబ్బా	29	0	0
నెల్లంటి మహుంగు	3	8	0
ఏరండబీజాలు మహు	1	9	0



ప్రపంచ శాంతి రక్షణకు ఇండియా చైనాల మైత్రి ప్రాధాన్యత

ఉభయ దేశాలమధ్య సహకారం మరింత పెంపొందగలదని చౌ-ఎన్-లై విశ్వాసం

జెనీవా, జూన్ 24

"అంతర్జాతీయ వ్యవహారాలలో చైనా-ఇండియాలమధ్య సహకారం ఇంకా అభివృద్ధిఅవుతుందని, ఉభయరాజ్యాలప్రజల మధ్య మైత్రీభావం ఇంకా బలపడుతుందని మాకు విశ్వాసం వున్నది. ఆసియాలో, ప్రపంచంలో శాంతిరక్షణకు యిది అత్యంత ప్రాముఖ్యత వహిస్తుంది" అని చైనా ప్రధాని చౌ-ఎన్-లై ఉద్ఘాటించారు.

ఇక్కడనుండి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళేముందు చైనా ప్రధాని మద్రాసులోని "హిందూ" పత్రిక యూరప్ విలేఖరి డాక్టర్ షెల్వాంకర్కు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు.

భారత ప్రభుత్వ ఆహ్వానంపై ఢిల్లీలో దిగడం తనకు ఆనందంగా వున్నదని చౌ-ఎన్-లై అన్నారు. "హిందూ" విలేఖరి వేసిన కొన్ని ప్రశ్నలకు చౌ-ఎన్-లై క్రింది విధంగా సమాధానాలిచ్చారు :

ప్రశ్న : జెనీవా మహాసభ పురోగతి ప్రధాని చౌ-ఎన్-లైకి సంతృప్తి కలిగించిందా ? ఈ మహాసభ విజయవంతం కావడానికి ప్రధాన అడ్డంకులేమిటి ? ఈ మహాసభ ఫలితాలు ఎలా వుంటాయని భావిస్తున్నారు ?

జవాబు : గత 8 వారాలుగా జరిగిన జెనీవా మహాసభ శాంతి పురోగమనం సాధించింది. అయితే కొరియా సమస్య చర్చలో న్యాయసమ్మతమైన సూచనలన్నిటినీ అమెరికా త్రోసిపుచ్చింది. కొరియా సమస్య శాంతియుత పరిష్కారం సాధించడానికి కృషిసాగిస్తామని, మహాసభలో పాల్గొంటున్న రాజ్యాలన్నీ తమ ఉమ్మడి అభీష్టం వెలిబుచ్చాలని ఆఖరు రోజున చైనా ప్రతినిధివర్గం చేసిన సూచనను సైతం అమెరికా నిరాకరించింది. అందుచేత కొరియా సమస్యపై అంగీకారం కుదరలేదు. అయినప్పటికీ, కొరియా సమస్య ఎజెండానుంచి తొలగించబడలేదు. శాంతియుత ఐక్యతకు జాతీయ స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్య హక్కులకు కొరియా ప్రజల వాంఛలను సంతృప్తి పరచవలసి వుంది.

ఇండోచైనా సమస్య

ఇండోచైనా సమస్యపై మహాసభ పురోగతి చాల మందంగా వుంది. అయినప్పటికీ, మహాసభలో జరిగిన రెండు ఒడంబడికలు ఇండో చైనాలో శాంతి పునరుద్ధరణ సమస్యాపరిష్కారానికి మార్గం చక్కచేశాయి. వచ్చే మూడువారాలలో ఇండో చైనా యుద్ధంలో ఉభయపక్షాలుఅందరికీ అంగీకారమయ్యే న్యాయసమ్మతమైన షరతులపై యుద్ధవిరమణ ఒడంబడిక సాధించడానికి సంప్రతింపులు సాగిస్తాయని ఆశిస్తున్నాము. మహాసభలో పాల్గొంటున్న ఇతర రాజ్యాలు యుద్ధ విరమణ సాధనకు సహాయం చేయాలీ కాని, అడ్డంకులు కల్పించరాదు. అదే సమయంలో ఇండోచైనా యుద్ధాన్ని అంతర్జాతీయ యుద్ధంగా చేయాలని ఈ మహాసభలోను, వెలుపలా కొన్ని శక్తులు సాగిస్తున్న కుట్రలపట్ల మనం జాగరూకత వహించాలి. ఇలాంటి కుట్రలకో కొలంబో మహాసభ వ్యతిరేకత తెలిపింది.

ప్రశ్న : ఆసియా దేశాల ప్రజలకు ఉమ్మడిగా కొన్ని ప్రధాన సమస్యలున్నవని చెప్పవచ్చునా ? ఆసియా ప్రజలు ఈ సమస్యలు పరిష్కరించుకోడానికి పరస్పరం ఏ విధంగా సహకరించుకోగలరని ప్రధాని చౌ-ఎన్-లై అభిప్రాయపడుతున్నారు ?

జవాబు : ప్రతిపక్ష సైనిక కూటములుగా ఆసియా దేశాలను చీల్చేదు రాక్రమణ విధానం అన్ని ఆసియాదేశాల శాంతి భద్రతలకు ప్రమాదం కలిగిస్తున్నది. ఆసియా దేశాలను నేడు దొర్కొంటున్న ప్రధానసమస్య ఇది. ఆసియా శాంతి రక్షణకు, జాతీయ స్వాతంత్ర్యానికి, స్వయం నిర్ణయాధికారానికి, ఆసియా ప్రజల కోర్కెలను రక్షించడానికి ఆసియా రాజ్యాలు పరస్పరం బాధ్యతలను స్వీకరించడంద్వారా ఉమ్మడి చర్యలు తీసుకోడానికి సంప్రతింపులు జరుపుకోవాలి.

చైనా ఇండియా సంబంధాలు

ప్రశ్న : పొరుగుననున్న రెండు మహా దేశాలు చైనా ఇండియాల మధ్య సంబంధాలు సంతృప్తికరంగా అభివృద్ధి చెందుతున్నవని, చైనా ప్రభుత్వం భావిస్తున్నదా ? ఈ రెండు దేశాలమధ్య సంబంధాలు ప్రపంచ శాంతి సంక్షేమానికు దోహదం చేసేందుకు ప్రధాని చౌ-ఎన్-లై కొన్ని కొత్త మార్గాలు సూచించగలరా ?

జవాబు : శాంతిరక్షణకు కంకణం కట్టుకున్న ఇండియాలాంటి దేశం పొరుగున వున్నందుకు చైనా ప్రజలు మిక్కిలి సంతోషిస్తున్నాం. ఇటీవల సమగ్ర సంప్రతింపులు తర్వాత, టిబెట్ ప్రాంతానికి, ఇండియాకు మధ్య వర్తక వాణిజ్యాలపై ఉభయ దేశాలు ఒడంబడిక చేసుకున్నాయి. ఉభయుల సార్వభౌమాధికారాలపట్ల పరస్పర గౌరవం, దురాక్రమణ నివారణ, ఒండొరుల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోకపోవడం, శాంతియుతంగా జీవించడం ఈ సూత్రాలపై ఆ ఒడంబడిక జరిగింది. ఈ ఒడంబడిక ఉభయ దేశాల మధ్య సంబంధాలను బలపరచడమేగాక, ఆసియా రాజ్యాలమధ్య సహకారానికి మార్గం చూపింది. ఈ నూతన ప్రాతిపదికపై అంతర్జాతీయ వ్యవహారాలలో ఉభయ దేశాలమధ్య సహకారం ఇంకా పెంపొందుతుందని, ఉభయ దేశాల ప్రజల మధ్య మైత్రీభావం మరింత పటిష్టం అవుతుందని మేము విశ్వసిస్తున్నాము. ఆసియాలో, ప్రపంచంలో శాంతి పరిరక్షణకు ఇది అత్యంత ప్రాముఖ్యతవహిస్తుంది.

ప్రశ్న : గాంధీజీ జీవితాన్ని గురించి, ఆయన చేసిన కృషినిగురించి ప్రధాని చౌ-ఎన్-లై ఏమైనా చెబుతారా?

జవాబు : జాతీయ స్వాతంత్ర్యం కోసం గాంధీ తన జీవిత పర్యంతం సాగించిన పోరాటాన్ని చైనాప్రజలు గౌరవిస్తారు. ఇలాంటి యుగపర్జీవ పోరాటం చైనా ప్రజలపై గొప్ప ప్రభావం కలిగిస్తుంది.

కైరోలో చైనా ప్రధాని

విమానాశ్రయంలో భారత రాయబారి అభినందన

కైరో, జూన్ 24

చైనా ప్రధాన మంత్రి శ్రీ చౌ-ఎన్-లై ఢిల్లీ వెడుతూ నేడు కైరోకు వచ్చారు. విమానాశ్రయంలో ఆ ఉదయం ఈజిప్టులోని భారత రాయబారి కలుసుకొని తన అభినందనలను తెలిపారు.

జనచైనాను ఈజిప్టు గుర్తించలేదు. విమానాశ్రయంలో ప్రభుత్వం బందోబస్తును అతికఠినంగా అమలుజరపడం మూలంగా పత్రికా ప్రతినిధు లెవరూ చైనా ప్రధానిని కలుసుకోడానికి వీలు లేకపోయింది.

విమానంలో పెట్రోలు పోసుకొని తిరిగి ప్రయాణం కొనసాగించే ముందు శ్రీ చౌ-ఎన్-లై ఈ క్రింది ప్రకటన చేశారు :

"నేను భారతదేశానికి వెళుతూ, మార్గంలో కైరోను సందర్శించగలిగే అవకాశం లభించినందుకు ఎంతో సంతోషపడుతున్నాను. ఈజిప్టు ప్రజల స్వాతంత్ర్య పోరాటంపట్ల చైనా ప్రజలు మొట్టమొదటనుండీ తమ సానుభూతిని తెలుపుతూనేవచ్చారు. ఈజిప్టు ప్రజలకు నా అభినందనలను తెలుపుతున్నా."

చౌ-ఎన్-లై ప్రకటన ఇంగ్లీషు అనువాదాన్ని ఈజిప్టు విమానాశ్రయం అధిపతి పత్రికా విలేఖరులకు, విదేశాల పత్రికల విలేఖరులకు అందజేశాడు.

కైరో విమానాశ్రయంలో చైనా ప్రధానమంత్రిని కలుసుకోడానికి భారత రాయబారినవాబ్ యావర్ జంగ్ ఒక్కరే వచ్చారు. ఒక గంటసేపు వారిద్దరూ కలసి మాట్లాడుకొన్నారు.

ఫ్రెంచి ప్రధానితో తన సంప్రతింపులు "సంతృప్తికరంగానే" వున్నాయని శ్రీ చౌ-ఎన్-లై పత్రికల వారికి పంపిన ప్రకటనలో పేర్కొన్నారు.

నందికొండ ప్రాజెక్టు

(1 వ పేజీ తరువాయి)

పత్తిని దిగుమతి చేసుకొంటున్నాం. నందికొండ ప్రాజెక్టుక్రింద సాగుయోగ్యభూమిలో పత్తి, వెరకు విస్తారంగా పండుతాయి. ఈసంటలను అభివృద్ధిచేస్తే విదేశాల మీద ఆధారపడవలసిన అవసరం లేకుండా, బోలెడు విదేశ ద్రవ్యాన్ని కూడ దాచుపుచేసుకోవచ్చు. ఈప్రాంతంలో పండే పొగాకుతో సిగరెట్ ఫ్యాక్టరీలను నిర్మించుకోవచ్చు.

కేంద్ర ప్రభుత్వం నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి రు. 12 కోట్లు మాత్రమే యివ్వదలచుకొందనీ, మిగతా ధనాన్ని రాష్ట్ర ప్రభుత్వమే సేకరించుకోవలసియుంటుందనీ మీరు నెల్లూరులో చెప్పినట్లు ప్రకటించబడింది. బహుముఖ ప్రయోజనాలుగల అనేక ప్రాజెక్టులకు భారత ప్రభుత్వమే పూర్తిగా ధన సహాయం చేస్తున్నప్పుడు నందికొండ స్కీముకుకూడా పూర్తి సహాయం చేయడం న్యాయం.

అందుచేత, వెంటనే ఈ ప్రాజెక్టును మొదటి పంచవర్ష ప్రణాళికలో చేర్చాలనీ, తక్షణం పని ప్రారంభించాలనీ మేము కోరుతున్నాం.

కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో విఫలమైతే, ప్రజలకు చేసిన వాగ్దానాలను భగ్నం చేస్తే, ఆంధ్ర ప్రజలిక ప్రభుత్వ వాగ్దానాలలో విశ్వాసం ఉంచరు. ఇందుకు బాధ్యత కేంద్రానిదే అవుతుంది. ప్రభుత్వం యొక్క నిజాయితీని పరీక్ష చేయడానికి నందికొండ ప్రాజెక్టు ఒక ప్రధానాంశం.

దేశముఖ్ జవాబు

పై మెమొరాండంకు జవాబు చెబుతూ శ్రీ దేశముఖ్ ఆంధ్ర ప్రభుత్వం లోటుబడ్జెటుతో నడుస్తూండడం వల్ల కేంద్రం ఏటా ఆర్థిక సహాయం చేయవలసివస్తోందనీ, ఆసహాయంతోనే ఏ ప్రాజెక్టునైనా నిర్మించడం సాధ్యమనీ తెలియ జేశారు. మద్యనిషేధ చట్టాన్ని రద్దుచేయడంవల్ల ఏటా విదు కోట్లు మిగులుతుందికదా- అనే సూచనకు జవాబిస్తూ, యిలాంటి పెద్ద ప్రాజెక్టులకు రెవిన్యూ పద్దునుంచి ఖర్చు చేయడం సాధ్యం కాదన్నారు. తాము ఇచ్చే సహాయంతో తుంగభద్ర హైలెవెల్ ఛానల్ నిర్మించుకోవడం అవసరమన్నారు.

చర్చిల్, ఈడెన్‌ల అమెరికా ప్రయాణం

లండన్, జూన్ 24

బ్రిటిషు ప్రధాని చర్చిల్, విదేశాంగ మంత్రి ఈడెన్, విమానంలో అమెరికాకు నేడు బయలుదేరారు. వీరు రేపుదయానికి వాషింగ్టను చేరుతారు. వెంటనే అమెరికా అధ్యక్షుడు ఐసన్ హోవర్‌తో చర్చలు ప్రారంభిస్తారు.

కట్టూ కార్యక్రమం

కర్నూలు, జూన్ 25

దేశ వ్యవహారాలమంత్రి డాక్టర్ కట్టూ జూలై 5 వ తేదీన హైకోర్టు ప్రారంభోత్సవం పూర్తి అయిన తరువాత 6 వ తేదీన అమరావతి దర్శిస్తారు. ఆ దినం సాయంత్రం బెజవాడలో న్యాయవాదులసంఘంలో ప్రసంగిస్తారు. 7 వ తేదీన అనంతపురం దర్శిస్తారు. 8 వ తేదీన కర్నూలు వస్తారు. నంద్యాల ఆయనకు మూడు ఆటలు చూస్తారు. ఆ దినం సాయంత్రం బహిరంగసభలో ప్రసంగిస్తారు. (వి. వి.)

రాజధాని పోలీసులకుఅదనపు అలవెన్సు

కర్నూలు, జూన్ 25

నెల్లూరు, చిత్తూరు, తదితర జిల్లాల నుండి కర్నూలుకు అదనంగా తెప్పించబడిన పోలీసులకు అలవెన్సు ఇవ్వాలని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది.

కానిస్టేబుల్స్‌కు నెలకు 8 రూపాయలు, హెడ్ కాని స్టేబుల్స్‌కు నెలకు 12 రూపాయలు ఇస్తారు.ఇందువల్లఏటా 8 వేల రూపాయలు ఖర్చవుతుందని అందనా. (వి. వి.)

దుగ్గిరాల ఎన్నిక ఫలితాలు

ఆంధ్ర కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో శ్రీ గోపాలరెడ్డిగారి సమీక్ష

విజయవాడ, జూన్ 25

దుగ్గిరాల నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థికి ప్రత్యర్థులపై వచ్చిన అత్యల్ప మెజారిటీని చూసినట్లయితే కాంగ్రెస్‌కు విజయమని చెప్పడానికీలేదని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేడు ఉదయం విజయవాడలో జరిగిన ఆంధ్ర కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పినట్లుగా తెలుస్తున్నది.

దుగ్గిరాల నియోజకవర్గంలో లోగడ కాంగ్రెసు అభ్యర్థి 18 వందల మెజారిటీతో గెలిస్తే యీసారి 13 వందల మెజారిటీతో మాత్రమే గెలవడం జరిగిందనీ, కాంగ్రెసు అభ్యర్థికి 21 వేల ఓట్లు వస్తే, కమ్యూనిస్టు కృషీకార్‌లోక్ పార్టీలకు కలిపి 25 వేల ఓట్లు వచ్చాయని, అందువల్ల యిది కాంగ్రెసుకు విజయమని చెప్పుకోడానికి వీలులేదని గోపాలరెడ్డిగారు చెప్పినట్లు తెలుస్తున్నది. హరిజనులు వెనుకబడినజాతులలో కాంగ్రెసుకు ఎక్కువ ఓట్లు రాలేదనీ, కాంగ్రెసువారి సహకారం పొందలేకపోవడానికి కారణమేమిటో కాంగ్రెసు కార్యకర్తలు పరిశీలించవలసి వున్నదని గోపాలరెడ్డిగారు అన్నారట.

కాంగ్రెసు సంఘాల సభ్యత్వాన్ని గూర్చి ప్రసంగించుతూ క్రింది సంఘాల నుండి వేలకువేల సభ్యులు కాంగ్రెసులో చేరినట్లు రాష్ట్ర ఆఫీసుకు వార్తలు వస్తున్నాయనీ, కాని సభ్యత్వ రుసుం మాత్రం రాష్ట్ర సంఘానికి గక్రమంగా చేరడంలేదనీ, సభ్యత్వ రుసుము చేరకపోయిన పక్షంలో ఆ సభ్యత్వాన్ని రద్దుచేయవలసి వుంటుందనీ గోపాలరెడ్డిగారు హెచ్చరిక చేశారట. శ్రీ గోపాలరెడ్డిగారు ఆరునెలల కాంగ్రెసు కార్యకలాపాలను సమీక్ష చేశారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సర్వసభ్య సమావేశం నేటి ఉదయం ఆంధ్రరత్న భవనంలో జరిగింది. దుగ్గిరాల నియోజకవర్గం నుండి గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మేడూరు నాగేశ్వరరావుగారు కూడ సమావేశానికి హాజరయ్యారు. సంజీవరెడ్డి, సంజీవయ్య, పట్టాభిరామారావుగార్లు కూడా హాజరయ్యారు. కీ॥ శే॥ అవుతు రామిరెడ్డిగారి మరణానికి సంతాపాన్ని వెలిబుచ్చుతూ సర్వసభ్య సమావేశం తీర్మానించింది.

మద్యనిషేధ సమస్య

సర్వసభ్య సమావేశం మద్యపాన నిషేధ సమస్యను గూర్చి చర్చించింది. చర్చలో పలువురు సభ్యులు మద్యపాన నిషేధాన్ని రద్దు చేయకూడదనీ, నీరా గీతకు అనుమతి యివ్వడానికి వీలులేదని గట్టిగా చెప్పినట్లు తెలుస్తున్నది. లోగడ కాంగ్రెసు కార్యవర్గం మద్యపాననిషేధాన్ని గట్టిగా అమలుజరుపాలని తీర్మానించగా, ఆంధ్ర శాసనసభ కాంగ్రెసు పార్టీ నీరాగీతకు అనుమతి యివ్వడానికి అంగీకరించాలనే శ్రీ కొక్కిలి లక్ష్మీనరసింహం దొరగారి సవరణకు అంగీకరించినందుకు పలువురు సభ్యులు శాసనసభా కాంగ్రెసుపార్టీని విమర్శించారు. శాసనసభా కాంగ్రెసు పార్టీ రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గం మద్యనిషేధంపై చేసిన తీర్మానానికట్టుబడి పుండితీరాలని వాదించారు.

కాంగ్రెసు కార్యవర్గ తీర్మానాన్ని తూచా తప్పకుండా అమలు జరపడానికి మంత్రి వర్గంలోని కాంగ్రెసు సభ్యులు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే రాజీనామాకైనా సిద్ధపడాలని కొంతమంది సభ్యులు కోరారు.

ఇవాళ రాత్రికి జరగే రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో మద్యనిషేధ సమస్యపై సర్వసభ్య సమావేశంలో సభ్యులు చేసిన ప్రసంగాల దృష్ట్యా ఒక తీర్మానాన్ని చేస్తుందని ఒక కాంగ్రెసువాది తెలియజేశారు. మద్యపాననిషేధాన్ని గట్టిగా అమలు జరిపడానికి చర్యలు తీసుకోమని మంత్రులకు ఉపదేశమివ్వబడగలదని అన్నారు.

భద్రతా సమితి పునస్సమావేశం

శుక్రవారంనాడు మధ్యాహ్నం గౌతెమాలా సమస్యను చర్చించేందుకు

న్యూయార్కు, జూన్ 24

గౌతెమాలా సమస్యనుగురించి చర్చించేందుకు భద్రతా సమితి రేపు మధ్యాహ్నం రెండున్నర గంటలకు సమావేశం కాబోతుందని ఈరాత్రి ప్రకటించబడింది.

గౌతెమాలాలో జరిగే రక్తపాతాన్ని ఆపవలసినదని భద్రతాసమితి చేసిన తీర్మానాన్ని పాటించకుండా శత్రుసేనలు గౌతెమాలాలో రక్తపాతాన్నీ, విమానదాడుల్నీ జరుపుతూనే వున్నాయనీ, శత్రుసేనల చర్యల్ని అరికట్టేందుకు అవసరమైన చర్యల్ని తీసుకోనందుకు, భద్రతా సమితి కనీసం గురువారంలోగానైనా సమావేశం కావాలనీ గౌతెమాలా ప్రభుత్వం కోరింది. కాని, భద్రతా సమితి అధ్యక్షుడు, హెన్రీ కాబట్ లాడ్జ్ గౌతెమాలా చేసిన ఈ అభ్యర్థనను పట్టించుకున్నట్లుగా కన్పించలేదు. అందుచేత గౌతెమాలా ప్రభుత్వం భద్రతా సమితి సభ్యులందరికూ ప్రత్యేక అభ్యర్థనలను పంపింది. కనుకనే ఇప్పుడు భద్రతాసమితి సమావేశం శుక్రవారంనాడు మధ్యాహ్నం రెండున్నర గంటలకు సమావేశం కాబోతున్నదని తెలుస్తోంది.

మొగుణ్ణికొట్టి మొగ్రెత్తుకునే హోండురా, నికరాగ్వాయి

ఇక సమావేశంలో హోండురా, నికరాగ్వా ప్రభుత్వాలు తమ పట్టణాలమీద గౌతెమాలా విమానాలుబాంబులు వేశాయంటూ భద్రతా సమితికి చేసిన ఫిర్యాదులు కూడ చర్చకు రావచ్చునట.

శత్రుసేనల తిరోగమనం

గౌతెమాలా ప్రభుత్వసైనిక కార్యాలయంనుండి ఈ క్రింది విషయాలు తెలియవస్తున్నాయి :

శత్రుసైన్యాలు పరాజయంపొంది పరుగు లంకించుకున్నాయి. ప్రభుత్వ సైన్యాలకు ఖైదీలుగా పట్టుబడిన శత్రుసైనికులలో కొద్దిమంది గౌతెమాలా జాతీయులతోపాటు ఇతర జాతీయులు కూడా వున్నారు.

ఇప్పుడు ప్యుయెర్టోబారియో రేవు పట్టణం పూర్తిగా ప్రభుత్వసేనల వశమైంది. ఆ పట్టణంలో ప్రజలు ప్రశాంతంగా తమ తమ పనులు నిర్వర్తించు కుంటున్నారు. రైతులందరూ ప్రభుత్వ సైన్యాలకు పూర్తి సహకారాన్ని అందజేస్తున్నారు.

వాతావరణం బాగా లేకపోయినప్పటికీ, శత్రుసేనల్ని తరిమికొట్టిన ప్రభుత్వ సేనల్ని సైనిక కార్యాలయం అభినందించింది.

శత్రుసైన్యాల పథకం

ప్రారంభించిన దాడి విఫలంకావటంతో, శత్రుసైన్యాలు మరో కొత్త ఎత్తుగడను ప్రారంభించినట్లు తెలియవస్తోంది. ఈ ఎత్తుగడ ప్రకారం శత్రుసేనలు మూడువైపుల నుండి గౌతెమాలా పట్టణంవైపుకు సాగిపోవాలని ప్రయత్నిస్తాయట. తర్వాత; పట్టణాలమీద యిదివరకుకంటే విరివిగా బాంబులువేయాలనికూడాశత్రుసైన్యాధికారి, కార్లోస్ కాస్టిలో ఆర్మాస్, ఆలోచిస్తున్నాడట.

అస్తి అప్పుల విభజన

మధ్యవర్తి పరిష్కారం అవసరం కావచ్చునట

కర్నూలు, జూన్ 25

మద్రాసు, ఆంధ్ర రాష్ట్రాల మధ్య అస్తి అప్పుల విభజనకుగాను మధ్యవర్తి పరిష్కారం కోరడానికి ఆంధ్రప్రభుత్వం సిద్ధంగా వుందని మంత్రివర్గ ప్రతినిధి ఒకరు నేడు చెప్పడించారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల విలువను లెక్కలు కట్టాలని మద్రాస్ ప్రభుత్వం కోరుతున్నదని, విలువకాకుండా ఫలసాయంకూడా తీసుకోవాలని ఆంధ్ర ప్రభుత్వం కోరుతున్నదని ఆయన అన్నారు. బ్లాక్‌బర్న్ శాఖ వారి లెక్కల ప్రకారం ప్రాజెక్టుల విలువ 30 కోట్లు, అందువల్ల ఫలితం 30 - 35 కోట్లు ఘటుంది. అనగా ఈ రెండింటికీ సరిపోతుంది.

కృష్ణా రెగ్యులేటర్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణం

దేశముఖ్ దంపతుల పరిశీలన

విజయవాడ, జూన్ 25

భారత ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ సతీసమేతుడై నేటి ఉదయం కృష్ణా రెగ్యులేటర్ - రోడ్డు బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాన్ని, సీతానగరంలో పి. డబ్ల్యు. డి. వర్కుషాపు నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు. విజయవాడ సర్కిల్ సూపరింటెండింగు యింజనీరు శ్రీ జి. ఎ. నరసింహారావుగారు శ్రీ దేశముఖ్‌కు రెగ్యులేటర్ నిర్మాణం ఎంతవరకు సాగిందీ వివరించారు. అంతకుముందు దేశముఖ్ దంపతులు కృష్ణారెగ్యులేటర్ రోడ్డు బ్రిడ్జి నమూనాలను పరిశీలించారు.

దేశముఖ్ దంపతులు ఇవాళ ఉదయం విజయవాడరాగానే విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ టి. వి. యస్. చలపతిరావు, అయ్యదేవర కాళేశ్వరరావుగార్లు మరికొంతమంది అధికార అనధికార ముఖ్యులు స్వాగతమిచ్చారు.

రెగ్యులేటర్ - రోడ్డు బ్రిడ్జి ప్రదేశ సందర్శనానంతరం శ్రీ దేశముఖ్ అనేకమందికి యింటర్వ్యూలు యిచ్చారు. జగ్గయ్యపేట కాకిరాయి ఎగుమతి వ్యాపారస్థుల తరఫున శ్రీ టి. రామయ్య శ్రీ వల్లూరి కేశవరావుగార్లు బందరు ఓడరేవును అభివృద్ధి చెయ్యాలనీ, కాకిరాయి ఎగుమతికి రైల్వే రవాణారేట్లను ప్రత్యేకంగా తగ్గించాలని కోరుతూ శ్రీ దేశముఖ్‌కు ఒక వినతిపత్రం యిచ్చారు. గుడివాడ కాలేజీ కమిటీ వారు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో గుడివాడ కాలేజీ భవనాల నిర్మాణానికి గాను కేంద్ర సాంఘిక సంక్షేమ నిధినుండి నాలుగు లక్షల రూపాయలు విరాళంగా యివ్వమని అభ్యర్థించారు.

ఇవాళ సాయంత్రం శ్రీ దేశముఖ్ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగించుతారు.

ఈ విషయమై ఇంకా ఏమీ తేలలేదని కొన్ని మూసాలలో ఒక సెక్రటేరియట్ అధికారుల కమిటీ, మంత్రివర్గ కమిటీ నియమించబడుతుందని ఆయన తెలియజేశారు. మద్రాసు ప్రభుత్వ ధోరణి చూస్తే మధ్యవర్తి పరిష్కారం అవసరమయ్యేలాకనబడుతోందన్నారు. (వి. వి.)

చౌ-ఎన్-లై

(1 వ పేజీ తరువాయి)

ధన్యవాదాలు అర్పిస్తున్నాను. వైమానికుల సమర్థతకుకూడా ధన్యవాదాలు అర్పించవలసివుంది" అని అందులో ఆయన పేర్కొన్నారు.

భారతీయ పైలట్స్ సమర్థత ఉన్నతస్థాయిలో వుందని, చైనీస్ పైలట్స్ కూడా దీనిని అనుకరించాలని చౌ-ఎన్-లై అభిప్రాయం వెలిబుచ్చారు.

విమానం నుంచి దిగేముందు చౌ-ఎన్-లై వైమానికులందరితో కరచాలనం చేశారు.

విమానంలోప్రయాణంచేస్తున్న సమయంలో చౌ-ఎన్-లై కొంతసేపు పైలట్ ప్రక్కన కూర్చొన్నారు. పైలట్ ఆయనకు వైమానిక భాగాలను వివరించి చెప్పారు.

విమానం మీద చౌ-ఎన్-లై భారతీయ ఆహారం తీసుకున్నారు. "భారతీయభోజనం రుచికరంగావుంది. అయితే ఇదివరలో కూడా నేను భారతీయ భోజనం తీసుకున్నాను" అని ఆయన చెప్పారు.

విమానంలో భారతీయ భోజనానికి యూరపియన్ భోజనానికి కూడా ఏర్పాటు చేయబడిందని వైమానికులు చెప్పారు.

ఈరోజు - రేపు
పాలకొల్లు రత్నంటాకీస్‌లో
మ్యాజిక్ ఆటలు మాత్రమే
సోనియా టో
పంచరంగుల చిత్రాలు
ప్రపంచ యువజనోత్సవాలు,
ఏంజిల్సు జూలీచే,
అన్నా - పులి (కార్టూన్)
సోవియట్ వ్యాయామ క్రీడలు

ధర్మవైద్యులు
మాటూరి వెంకట రమణయ్య
30 సంవత్సరాల అనుభవంగల ఉచ్చుసంబాగు చేయుదురు
ఆముదాలవలస, శ్రీకాకుళంజిల్లా.

నగరంలో సినిమాలు
26—6—54

శ్రీదుర్గాకళామందిరం
పాతాళభైరవి
రామారావు, మాలతి, రేలంగి
2 వ వారం 3 ఆటలు

శ్రీఈశ్వరమహాల్
జీవితనౌక
సి. యస్. సరోజ, తిక్కురిసి
3 ఆటలు

శ్రీవిజయ టాకీస్
ద్రౌపది వస్త్రాపహరణం
కన్నాంబ, రాజతిలకం, గగ్గయ్య,
సి. యస్. ఆర్
3 ఆటలు

శ్రీలీలామహాల్
BEYOND BENGAL
బెంగాలీ పులిబిడ్డ
రోజూ 3 ఆటలు

శ్రీలక్ష్మీటాకీస్
రాజూ పేద
రంగారావు, రామారావు, సుధాకర్
3 ఆటలు

శ్రీమారుతిసినిమా
అలీబాబా 40 దొంగలు
మహీపాల్, మకీలా
మూడు ఆటలు

రెక్స్ మహాల్
బౌరత్
క్రేమనాథ్, బీనారాయ్, ఉల్లాస్
3 ఆటలు

గుంటూరు సినిమాలు

శ్రీలక్ష్మీపిక్చర్ప్యాలెస్
రాజూ పేద
రంగారావు, రామారావు, సుధాకర్
3 ఆటలు

ప్రభాకర్ టాకీస్
నిర్దోషి
అంజలి, జి. వరలక్ష్మి, ముక్కామల
3 ఆటలు

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు—ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు, లకింగ్‌హాంపేట, విజయవాడ. సంపాదకవర్గం :— మోటూరి హనుమంతరావు, [అధ్యక్షులు] కంభంపాటి సత్యనారాయణ, కాట్ర